

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 309 | ది. 7-2-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## రాజధాని అమరావతిలో టెండర్లకు ఈసీ అనుమతి

**అమరావతి,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** ఏపీ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లు పిలిచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) అనుమతిచ్చింది. కృష్ణ- గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో సీఆర్‌డీఏ పరిధిలో చేపట్టబోయే పనులకు అనుమతి కోసం ఇటీవల సీఆర్‌డీఏ అధికారులు ఈసీకి లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఈసీ.. రాజధానిలో పనులకు అభ్యంతరం లేదని లేఖ ద్వారా స్పష్టం చేసింది. టెండర్లు పిలిచేందుకు అనుమతించింది. అయితే, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక మాత్రమే టెండర్లు ఖరారు చేయాలని లేఖలో పేర్కొంది.

# మంత్రులు స్లోగా ఉంటే కుదరదు..

- ఎవరినీ ఉపేక్షించను: సీఎం చంద్రబాబు
- ఏపీ క్యాబినెట్ సమావేశం
- అనంతరం మంత్రులతో మాట్లాడిన చంద్రబాబు
- తొలి ఆరు నెలలు మంత్రులను పట్టించుకోలేదని వెల్లడి
- మంత్రులు ఇక గేర్లు మార్చాల్సిందేనని స్పష్టీకరణ



**అమరావతి, ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** ఏపీ క్యాబినెట్ భేటీ అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో మాట్లాడారు. మంత్రుల పనితీరు మెరుగుపడాలని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తొలి 6 నెలలు రాష్ట్రాన్ని చక్కదిద్దుకోవడంపైనే దృష్టి కేంద్రీకరించానని, మంత్రుల పనితీరు గురించి పెద్దగా పట్టించుకోలేదని అన్నారు. కానీ ఇకపై మంత్రుల పనితీరుపై ఫోకస్ పెడతానని, ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మంత్రులు నిదానంగా ఉంటే కుదరదని, గేర్లు మార్చి ముందుకు వెళ్లాలని అన్నారు. మంత్రుల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, మంత్రులు ఆప్కోస్ ద్వారా కాకుండా... శాఖల వారీగా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని

# ఏపీ మంత్రులకు ర్యాంకులు

- మంత్రుల పనితీరు ఆధారంగా ర్యాంకులు
- చంద్రబాబుకు 6వ స్థానం... పదో స్థానంలో పవన్
- లోకేశ్ కు 8వ ర్యాంకు
- తొలి స్థానంలో ఫరూఖ్... చివరిస్థానంలో వాసంశెట్టి సుభాష్

**అమరావతి, ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** పనితీరు ఆధారంగా ఏపీ మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ర్యాంకులు ప్రకటించారు. ఫైళ్ల క్లియరెన్స్ ను ప్రధాన ప్రాతిపదికగా తీసుకుని ర్యాంకుల జాబితా అధికారులు రూపొందించారు. ఇందులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు 6వ స్థానం లభించింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 10వ స్థానంలో ఉండగా విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, హెచ్ఆర్ డీ శాఖల మంత్రి నారా లోకేశ్ 8వ స్థానంలో ఉన్నారు. ఈ మినిస్టర్స్ ర్యాంకింగ్స్ లో రాష్ట్ర న్యాయ శాఖ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ తొలి స్థానంలో నిలిచారు. 2వ స్థానంలో కందుల దుర్గేశ్, 3వ స్థానంలో కొండపల్లి శ్రీనివాస్ ఉన్నారు. నాదెండ్ల మనోహర్ 4, డోలా బాలవీరాంజనేయస్వామి 5, సత్యకుమార్ 7, బీసీ జనార్దన్ రెడ్డి 9, సవిత 11, కొల్లు రవీంద్ర 12, గొట్టిపాటి రవికుమార్ 13, నారాయణ 14 టీజీ భరత్ 15, ఆనం రామనారాయణరెడ్డి 16, అచ్చెన్నాయుడు 17, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 18, గుమ్మిడి సంధ్యారాణి 19, వంగలపూడి అనిత 20, అనగాని సత్యప్రసాద్ 21, నిమ్మల రామానాయుడు 22, కొలుసు పార్థసారథి 23, పయ్యావుల కేశవ్ 24 నిలిచారు. ఇక ఈ జాబితాలో మంత్రి వాసంశెట్టి సుభాష్ చివరి స్థానంలో ఉన్నారు.

## జగన్ సేవల్లోకి చంద్రబాబు వ్యూహకర్త

# బిగ్ టర్న్... మిషన్-2029..!!




**విజయవాడ, ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** ఏపీ రాజకీయాల్లో కీలక సమీకరణాలు మారుతున్నాయి. కూటమి పార్టీలు జగన్ లక్ష్యంగా కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. అటు జగన్ సైతం కూటమి పైన పోరాటానికి సిద్దం అవుతున్నారు. క్షేత్ర స్థాయి పరిస్థితులు.. రాజకీయ నిర్ణయాల పైన తాజాగా ఢిల్లీ కేంద్రంగా ప్రశాంత్ కిశోర్ తో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. కీలక అంశాలు చర్చించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ కోసం పని చేసిన షో టైం కన్సెల్టెన్సీ సేవలను కొనసాగిస్తున్నారు. అయితే, అనూహ్యంగా ఈ టీంలో పని చేసిన కీలక కన్సెల్టెంట్ ఇప్పుడు జగన్ కోసం పని చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

**మారుతున్న లెక్కలు...** 2019 ఎన్నికల్లో జగన్ కోసం ప్రశాంత్ కిశోర్ సారథ్యంలో ఐప్యాక్ టీం రాజకీయ వ్యూహాల్లో సేవలు అందించింది. ఆ ఎన్నికల్లో 151 సీట్లు గెలిచిన జగన్ అధికారం చేపట్టారు. ప్రభుత్వ ఏర్పాటు తరువాత కొంత కాలానికి ప్రశాంత్ కిశోర్ ఇతర రాష్ట్రాల పైన ఫోకస్ చేసారు. రాజకీయ వ్యూహకర్త సేవలకు దూరం అయ్యారు. ప్రశాంత్ కిషోర్ తో కలిసి పని చేసిన రాబిన్ సింగ్ వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో 2024 ఎన్నికల్లోనూ వైసీపీకి రాజకీయ వ్యూహకర్తగా వ్యవహరించారు. కానీ, ఆ ఎన్నికల్లో వైసీపీ పరాజయం పాలైంది. 2019 ప్రశాంత్ కిశోర్ టీంలో మరో సభ్యుడిగా ఉన్న రాబిన్ శర్మ - శంతన్ టీంలు టీడీపీ కోసం తాము ఏర్పాటు చేసిన షో టైం కన్సల్టెన్సీ ద్వారా సేవలు అందించారు.

**వైసీపీ కోసం కొత్తగా..** 2024 ఎన్నికల వేళ ప్రశాంత్ కిశోర్ సలహాలు - సూచనలు, సేవలను టీడీపీ వినియోగించు కుంది. ప్రచారంలో ప్రశాంత్ కిశోర్ సూచించిన అంశాలు ప్రచారంలో టీడీపీకి కలిసి వచ్చాయి. ఇక, నాడు టీడీపీ కోసం పని చేసిన షో టైం కన్సల్టెన్సీ ప్రస్తుతం టీడీపీకి రాజకీయంగా తమ వ్యూహాలు.. సర్వీసులు అందిస్తోంది. ఈ టీంలో కీలకంగా ఉన్న శంతన్ ఇప్పుడు వైసీపీ కోసం పని చేసేందుకు రంగంలోకి దిగుతున్నారని ప్రచారం సాగుతోంది. ఇదే వాదన టీడీపీతో పాటుగా వైసీపీ లోనూ బలంగా వినిపిస్తోంది. 2024 ఎన్నికల సమయంలో వైసీపీలో ముఖ్యులను టీడీపీలోకి తీసుకు రావటం.. టీడీపీ నేతలను జనసేన - బీజేపీ నుంచి పోటీ చేయించటంలో శంతన్ సలహా లు కీలకంగా పని చేసాయి. సానుకూల ఫలితాలను ఇచ్చాయి.

**జగన్ కోసం రంగంలోకి..** 2019 ఎన్నికల్లో జగన్ కోసం పని చేసిన ప్రశాంత్ కిశోర్ టీంలో శంతన్ కీలకంగా వ్యవహరించారు. ఇప్పుడు వైసీపీ వచ్చే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలనేది జగన్ ఆలోచనగా ఉంది. ఇప్పుడు ముందుగా పార్టీ కార్యకర్తలతో నియోజకవర్గాల వారీగా పర్యటనలు.. సమావేశాలను ఉగాది నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. ఇదే సమయంలో మిషన్ -2029 లక్ష్యంగా ఉగాది నుంచి కొత్త ప్రణాళికలు అమలు చేసేందుకు కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. అందులో భాగంగా శంతన్ పొలిటికల్ స్ట్రాటిజిస్ట్ గా వైసీపీకి సేవలు అందించేందుకు రంగంలోకి దిగుతున్నారని తెలుస్తోంది. వచ్చే నెల మార్చి 12న వైసీపీ ఆవిర్భావ దినోత్సవం నుంచి ఒప్పందం అమల్లోకి వస్తుందని పార్టీ నేతల సమాచారం. మరి.. ఈ నిర్ణయం వైసీపీకి ఎంత వరకు కలిసి వస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా... విశ్వసనీయత ముఖ్యం: జగన్

- భయపడో, రాజీపడో వెళ్లిపోతే ఎలాగని జగన్ ప్రశ్న
- ఐదేళ్లు కష్టపడితే మన సమయం వస్తుందని వ్యాఖ్య
- అసెంబ్లీ సమావేశాలను తాము బహిష్కరించలేదన్న జగన్
- లిక్కర్ వ్యవహారంతో మిథున్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్న
- ఎవరినో ఒకరిని ఇరికించడం వాళ్లకు అలవాటేనని మండిపాటు



**తాడేపల్లి, ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడం రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై సీఎం జగన్ ఈరోజు స్పందిస్తూ... బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలని జగన్ అన్నారు. ప్రలోభాలకు లొంగో, భయపడో లేదా రాజీపడో వెళ్లిపోతే ఎలాగని ప్రశ్నించారు. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయని... ఐదేళ్లు కష్టపడితే మన సమయం వస్తుందని అన్నారు. విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా విశ్వసనీయత ముఖ్యమని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలను తాము బహిష్కరించలేదని జగన్ అన్నారు. శాసనసభ సమావేశాలకు హాజరయ్యే విషయంలో కోర్టుకు కూడా వెళ్లామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరుపై వాళ్లు ఏం చేసుకున్నా వాళ్ల ఇష్టమని అన్నారు. ఎదురెదురుగా ఉండి కొట్టుకోవడం ఎందుకని అన్నారు. తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోవడంపై కోర్టుకు అసెంబ్లీ స్పీకర్ సమాధానం చెప్పాలని డిమండ్ చేశారు. లిక్కర్ వ్యవహారంతో మిథున్ రెడ్డికి ఏం సంబంధం? అని జగన్ ప్రశ్నించారు. మిథున్ తండ్రి పెద్దిరెడ్డి ఏ శాఖకు మంత్రి? ఆయనకు లిక్కర్ కు ఏం సంబంధమని అడిగారు. ఎవరినో ఒకరిని ఇరికించడం, కేసు పెట్టడం వాళ్లకు అలవాటేనని విమర్శించారు.

# అరుదైన వ్యాధికి గురైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

- వ్యాధి ముదిరితే పక్షవాతమే...?
- విశ్రాంతి చాలా అవసరం.
- వైద్య నిపుణుల సలహా



**విజయవాడ,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** ఏపీ డిప్యూటీ సీఎం ప్రస్తుతం అనారోగ్యానికి గురయ్యారు అంటూ వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసినదే. పవన్ కళ్యాణ్ గత కొద్ది రోజులుగా వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నట్టు ఈ విషయాన్ని జనసేన అధికారగా సోషల్ మీడియా కాస్త ద్వారా వెల్లడించారు. దీంతో జనసేన నాయకులు, అభిమానులు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పవన్ తొందరగా కోలుకోవాలి అంటూ ప్రార్థిస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ ను జ్వరంతో పాటు స్పాండిలైటిస్ బాధపెడుతోంది. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం విశ్రాంతి తీసుకొంటున్నారు. వీటి మూలంగా గురువారం నాటి రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ కు కూడా పవన్ కళ్యాణ్ హాజరు కాలేదు. ఈ విషయం తెలిసిన పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే పవన్ కళ్యాణ్ గతంలో కూడా తీవ్రమైన వెన్ను నొప్పితో బాధపడిన సంఘటనలను గుర్తు చేసుకుంటున్నారు. ఇక ఆ నొప్పికి కారణం స్పాండిలైటిస్ అనే వ్యాధి అని తెలుస్తుంది. దీంతో అది అసలు ఎలాంటి వ్యాధి.. దేనివలన వస్తుంది.. ? దాని లక్షణాలు ఏంటి.. ? అని నెటిజన్స్ సెర్చ్ చేయడం మొదలుపెట్టారు. స్పాండిలైటిస్ అనేది ఒక రకమైన ఆర్థోసైటిసిస్. మహిళల కంటే రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా పురుషులను ప్రభావితం చేస్తుంది. రోజు జీవించే జీవన విధానంలో వచ్చే మార్పుల వలన ఈ వ్యాధి వస్తుంది. మెడ నుంచి వెన్నుముక వరకు ఉండే డిస్కుల్లో కొన్ని నరాలు ఉంటాయి. రోజువారి పని ఒత్తిడిలో కారణంగా ఈ డిస్కుల మధ్యలో ఉన్నటువంటి గుజ్జు పక్కకు కదలడం వల్ల తీవ్రమైనటువంటి వెన్ను నొప్పితో పాటు మెడ నొప్పి కూడా వస్తుందని తెలుస్తోంది అయితే ఈ నొప్పి కనుక తీవ్రమైతే పక్షవాతం వచ్చే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. అందుకే వీలైనంతవరకు కాస్త పని ఒత్తిడిని తగ్గించి విశ్రాంతి తీసుకోవడం అవసరమని డాక్టర్లు సలహా ఇచ్చినట్టు తెలుస్తుంది. ఇలా డాక్టర్ల సూచనల ప్రకారమే పవన్ కళ్యాణ్ ప్రస్తుతం విశ్రాంతిలో ఉన్నట్టు సమాచారం.


## ప్రకటన

**మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), విజయవాడ**

I.P. No.70/2024

Between :

**అద్దెపల్లి గణేష్ కుమార్**
----పిటీషనర్

**తమ్మన రామతారకం మరియు 10 ఇతరులు**
-----ప్రతివాదులు

**R6.** బి.ప్రసన్నాంజనేయులు S/o వెంకట్రావు R/o Prop or వెంకటసాయి కటపీసెస్, శ్రీ వాసవి హోల్ సేల్ మర్చంట్స్ సొసైటీ, Opp : Best Price Super Market, మంగళగిరి రోడ్, గుంటూరు.

**R7.** మట్టా గోపి, S/o పరమేశ్వరరావు R/o D.No.9-40-17, డ్రైన్ వీధి, రాయల్ హోటల్, ఇస్లాంపేట, విజయవాడ

**R11.** బి.ప్రసన్నాంజనేయులు S/o వెంకట్రావు Prop or N.S.Text tiles, Shop No.190 & 201, Whole Sale cloth & dermatitis 1st floor, Krishnaveni cloth market, 1 town vijayawada

పైన తెలిపిన దావాలో ప్రతివాదులు R6, R7, R11 లు కు ఈ ప్రటన ద్వారా తెలియజేయునది. ది.17-2-2025 తేదీన వాయిదాకు మీరు స్వయంగా గానీ, మీ ప్రతినిధుల ద్వారా గాని, మా వకీలు ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట ఉ॥10.30గం॥లకు హాజరు కాగలరు. లేనిచో పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయటమైనది.

**Kusetti Siva Prasad**
**M.S.Nagarjana**
Advocates
# 3-662/10, Guest house Road, Undavalli, Guntur.
Cell No. 9885416001



## ప్రకటన

**మహారాజశ్రీ గుడివాడ 11వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**

I.A.No. 66/2024
in
O.S. No. 22/2021

Between :
**Koganti Jyothi**
------Pettioner/Plaintiff
And
**Punukollu Revathi**
-------Respondent/Defendant

పునుకొల్లు రేవతి, w/o P.శేషగిరిరావు R/o డోర్ నెం. 9/359, 4 వ లైను, రాజేంద్రనగర్, గుడివాడ, కృష్ణా జిల్లా.

పై నెంబరు I.A నందు మీ హాజరు నిమిత్తం మీకు ఎన్ని పర్యాయములు కోర్టు వారు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ఇవ్వడమైనది. కావున పై I.A నెంబరులో మీరు వాయిదా రోజున ది. 27/02/2025 వ తేదీ ఉదయం గం. 10. 30. నిలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేటు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమున సదరు పై I.A ను తీర్మానము చేయబడునని ఇందు మూలముగా తెలియపరచటమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)**
**వాయిదా : 27-02-2025**

**ఇట్లు :**
**ఎన్. ప్రభాకరరావు,** బికాం. బియల్.
**కె. రజని,** బి.ఏ. బి.యల్.
**అడ్వకేట్స్**
**డోర్ నెం. 8/276-1, శ్రీరామపురం, గుడివాడ.**



## కోర్టు ప్రకటన

**In the Court of the Motaor Accident Claims Tribunal Cum XII th Addl District judge at Vijayawada**

**M.V.O.P No: 404/2022**

**Between:-**
**Gala Sobha two others**
...........Petitioners,
**And**
**Maguleri Laxmana Phaneedhra and anothers**
......Respondents

**To,**
**R1: Maguleri Laxman Phaneedhra, S/o Venkateswara Rao Hindu aged 40, Driver cum owner of of the Honda activa 5G bearing No AP 39 AW 5932, R/o PLOT No: 117, C Block Srinivasa Aparatments, Near HanumanTemple, K.LRoad, Kunchanapalli (V)Tadepalli mandal, Guntur Disrict.**
.........**IST RESPONDENT**

పై నెంబరు పిటీషను లో పిటీషనర్స్ తాలుకు **Gala Rambabu,** గారు రోడ్డు ప్రమాదం వలన మరణించిన దానికి నష్టపరిహారం కోరుతూ పై పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషన్ లో 1వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారి ఎదుట ది.19-02-2025 ఉదయం గం॥10.30ని॥ వాయిదా అయి ఉన్నది. కావున మీరు ప్రత్యక్షంగా గాని, లాయరు గారి ద్వారా హాజరై మీ ఆక్షేపణల తెలుపుకోనవలెను. లేని యడల పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది 19-02-2025

ఇట్లు:-
**నరహరిశెట్టి నరసింహారావు**
న్యాయవాది, రంగన్నవీధి,
విజయవాడ-1
ఫోన్ : 9848121537


# బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఈ నెల 12 వరకూ దరఖాస్తుల స్వీకరణ
- 2 నెలల్లో యూనిట్లు గ్రౌండయ్యేలా చర్యలు
- అర్హులకే ఆర్థిక చేయూతనివ్వండి : మంత్రి సవిత



**విజయవాడ,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయాలని, గడువులోగా యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడవును ఈ నెల 12 వ తేదీన వరకూ పెంచుతున్నట్లు వెల్లడించారు. గురువారం విజయవాడ నగరం గొల్లపూడిలో ఉన్న బీసీ భవన్ లో రాష్ట్రంలో వివిధ బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లతో రుణాలు-సద్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని స్వయం ఉపాధి పథకాల కోసం రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మరో 2 నెలల్లో ముగినుందని, తక్షణమే అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు మాత్రమే ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రభుత్వం అందజేసే ఆర్థిక చేయూతను వినియోగించుకునేలా లబ్ధిదారుల్లో చైతన్యం కలిగించి, తక్షణమే యూనిట్లు గ్రౌండింగయ్యేలా చూడాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కార్పొరేషన్లకు విధులతో పాటు నిధులు కూడా కేటాయించామన్నారు.

**12 వరకూ దరఖాస్తుల గడువు పెంపు..** లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కల్పనకు స్వీకరిస్తున్న దరఖాస్తుల గడువును ఈ నెల 12 తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇదే విషయమై జిల్లాల్లో లబ్ధిదారులకు సమాచారమందించాలని సూచించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం చోటుచేసుకోకుండా తహసీల్దార్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. రాబోయే బడ్జెట్ లో బీసీ కార్పొరేషన్ల మరింత నిధులు కేటాయించేలా కృషి చేస్తామన్నారు. కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు వ్యక్తం చేసిన సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు.


## గ్రామ పంచాయితీ కార్యాలయం,లంకలకలవగుంట

## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 — తేది. 07.02.2025.

కృష్ణాజిల్లా, పెడన మండలం, లంకలకలవగుంట గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.14.02.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీమతి ఖండవల్లి వెంకటలక్ష్మి**
**సర్పంచ్**
**లంకలకలవగుంట గ్రామ పంచాయితీ**

**సం/- గుంటుపల్లి సాయి హావీల**
**కార్యదర్శి**
**లంకలకలవగుంట గ్రామ పంచాయితీ**

# బాలు యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**కూకట్ పల్లి,ఫిబ్రవరి6(వార్తప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి 121 డివిజన్ పార్ట్ వన్ ఆస్బస్టాస్ కాలనీ పాపి రెడ్డి నగర్ స్వీట్ హౌస్ దగ్గర డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు. వికసిత్ భరత లక్ష్యంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రైల్వే రంగంలో, చిన్న మధ్యతరగతి ప్రజలకు, అనుకూలంగా బడ్జెట్ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోడీ. ఈ సందర్భంగా బాలు యాదవ్ మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్,కు ప్రధాని నరేంద్ర మోడీ, కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కో కన్వీనర్ మణిభూషణం,కేశవులు, పర్వతాలు యాదవ్, భూపాల్ రెడ్డి,శ్రీలత,శ్రీకాంత్ యాదవ్, గోవర్ధన్ చారి,రాజు రెడ్డి,సంధ్య మురళి,అరుణ,రవికుమార్ యాదవ్,కిరణ్,కిషోర్,సుధాకర్, కార్తీక్, వీరేష్,మహేందర్,రాజేష్, రాజయ్య, జితేందర్ రెడ్డి, లోకేష్,తదితరులు పాల్గొనడం జరిగింది .

# నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన కే.శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించిన

## జన సమితి పార్టీ నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి,



**కీసర, నాగారం, ఫిబ్రవరి,06:( వార్తా ప్రభ)** కీసర పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ కే, శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మాలతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ఎస్ఐ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా జనసమితి పార్టీ నాగారం మున్సిపాలిటీ అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, కోటేశ్వరరావు, సాయి కిరణ్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలకు కృషి -ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**దుండిగల్ ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ఆయనకు విన్నవించారు. సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను తదితర కార్యక్రమాల ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# కాంగ్రెస్ తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

## ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ పార్టీతోనే ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి వూటుకూరి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కళాశాల మైదానం, బతుకమ్మ ఘాట్, కార్గిల్ లేక్, ఇంద్ర పార్క్, రాజీవ్ నగర్ స్టేడియంవాకర్స్ తో ముఖాముఖి సమావేశం నిర్వహించి రానున్న పట్టభద్రుడు ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టబద్రుల ఎమ్మెల్యే ప్రచారంలో భాగంగా తాను ఉమ్మడి నాలుగు జిల్లాలలో పర్యటించడం జరిగిందని, చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని తన పర్యటనలో వచ్చిన సమస్యలు ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటన్నిటి పరిష్కరిస్తానని పేర్కొన్నారు. పట్టభద్రులకు ప్రశ్నించే గొంతులు అవసరం లేదని సమస్యలు పరిష్కరించే సత్తా ఉన్న నాయకులు కావాలని వెల్లడించారు. విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనకు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యేడాది కాలంలోనే నిరుద్యోగ యువతకు 55 వేల ఉద్యోగాలు ఇచ్చి వారికి భరోసా కల్పించారని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు.

# అత్యవసర సమయంలో ఆర్థిక భరోసా!!

- "మినీ ముత్తూట్" తాకట్టు పెట్టిన బంగారానికి గ్యారెంటీ
- అతి తక్కువ వడ్డీతో గోల్డ్ లోన్స్
- ఫైనాన్స్ సేవలను ప్రజలు వినియోగించుకోండి
- బ్రాంచ్ మేనేజర్ కొట్టే ప్రవీణ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 6 (వార్తాప్రభ ప్రతినిధి)** అత్యవసర సమయంలో ఆర్థిక భరోసా అందజేయడమే లక్ష్యంగా ఏర్పాటు అయిన ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ సేవలు గోదావరిఖని ప్రాంత ప్రజలకు మరింత చేరువలో అందుబాటులోకి వచ్చాయని అన్నారు బ్రాంచ్ మేనేజర్ కొట్టే ప్రవీణ్. ఈ మేరకు గురువారం కళ్యాణ్ నగర్ చౌరస్తాలో మినీ ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ రీజినల్ మేనేజర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.... 2024 డిసెంబర్ నెల నుండి 2025 మార్చ్ నెల వరకు లక్కీ డ్రా పోటీ నిర్వహిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ వడ్డీతో ఇస్తున్న కంపెనీ గోల్డ్ లోన్ ఫైనాన్స్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ప్రారంభోత్సవం సందర్భంగా డిసెంబర్ నెలలో బహుమతులు గెలుచుకున్న వినియోగదారులకు బహుమతులను సైతం అందజేశారు ఫైనాన్స్ బ్రాంచ్ నిర్వాహకులు.

# వృద్ధ తల్లిదండ్రులను విస్మరిస్తే ఆస్తులు వాపస్!!

- తల్లిదండ్రుల ఆలనాపాలనా, బాధ్యత పిల్లలదే
- బరువుగా భావించి వేధిస్తే కఠిన చర్యలు
- రామగుండం సీపీ శ్రీనివాసులు





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 6 (వార్తాప్రభ ప్రతినిధి)** వృద్ధ తల్లిదండ్రులను విస్మరిస్తే ఆస్తులు వాపస్ తీసుకునేలా పోలీస్ శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రామగుండం సీపీ శ్రీనివాసులు. ఈ మేరకు గురువారం పెద్దపల్లి జిల్లా, ముత్తారం మండలం, పోతారం గ్రామానికి చెందిన గుజ్జుల సాయిలు, గుజ్జుల చిలకమ్మ అనే వృద్ధ దంపతులు తమ ఇద్దరు కుమారులైన మల్లికార్జున్, రమేష్ లపై సీపీకి ఫిర్యాదు చేశారు. అప్పు చేసి మరీ కొన్న పొలం, కుమారుల పేర రిజిస్ట్రేషన్ చేపిస్తే...ఆ అప్పును సైతం తమనే కట్టమని, కనీస ఆలనా పాలన చూడకుండా బాధ్యతను విస్మరించి పట్టించుకోవడమే మరిచిన కుమారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు సీపీ. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.....తల్లిదండ్రుల ఆలనాపాలనా, బాధ్యత పిల్లలదే అని తెలిపారు. బరువుగా భావించి వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రుల సంరక్షణ పరంగా బాధ్యతాపరంగా నడుచుకోకుంటే... తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం – 2007 ప్రకారం, తమ వారసులకిచ్చిన ఆస్తులను తల్లిదండ్రులు రద్దు చేసుకునే హక్కుంటుంది అని తెలిపారు. పిల్లలకు రాసిచ్చిన ఆస్తులను తిరిగి తల్లిదండ్రుల పేర మార్చే అధికారం ట్రైబ్యునళ్లకు ఉంటుందని అన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్.ఓ.సి.లు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కాలనీ కి చెందిన షేక్ సమీరా బేగం కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్-ఎల్ఓసి ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్-ఎల్ఓసి మంజూరి పత్రాన్ని మాజీ కార్పొరేటర్ పగడాల బాబు రావు తో కలిసి బాధిత కుటుంబానికి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పీఏసి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# నల్లచెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏది..?

- నల్లచెరువు అభివృద్ధి జరిగేనా.....???
- అన్యాక్రాంతమైన భూమిపై హైడ్రా కొరడా.
- అభివృద్ధి విషయంలో అధికారుల వెనుకడుగు.
- రోజులు గడుస్తున్న ఇటువైపు చూడని యంత్రాంగం... ?







**కూకట్ పల్లి,ఫిబ్రవరి 6(వార్తప్రభ):** కూకట్ పల్లి గ్రామ పరిధిలోని నల్లచెరువును గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధికి శంకుస్థాపన చేసి పలు పనులను ప్రారంభించారు.దీనిలో భాగంగా చెరువు ఒక వైపు వాకింగ్ ట్రాకింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేందుకు ఓపెన్ జిమ్ సైతం ఏర్పాటు చేయించారు. అయితే చెరువు చుట్టూ ఈ వాకింగ్ ట్రాక్ లేకపోవడం మరోవైపు వెళ్లిన దారిలోనే మరల తిరిగి వెనక్కి వచ్చేలా ఉండడంతో పొద్దున సాయంత్రం వాకింగ్ చేసేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇప్పటికీ ఎన్నోసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదంటూ వాపోయారు.27 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న నల్లచెరువు క్రమంగా ఎఫ్ టీఎల్, బఫర్ జోన్?లోని ఏడు ఎకరాలు అన్యక్రాంతమైనట్లు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. అక్రమాలు తొలగించారు అభివృద్ధిని మార్చారు.నల్ల చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల కాలనీవాసులకు చిన్న పిల్లలకు యువతకు తప్పుదోవ తొక్కకుండా వాకింగ్ ట్రాక్ ఉంటే ప్రశాంతంగా సేద తీరుతారు.కూకట్ పల్లి నియోజకవర్గం లోని నల్లచెరువు అభివృద్ధి విషయంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. 27 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువుకు సంబంధించి అభివృద్ధి విషయంలో అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. చెరువు చుట్టూ అభివృద్ధి చేయాల్సిన అధికారులు వాటిని మరిచిపోయి ఇటు వైపు కూడా చూడడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుందరీకరణ పేరుతో డబ్బులు మొత్తం వృధా చేశారే తప్ప ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి జరగలేదంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు.నల్ల చెరువు సంబంధించి చుట్టుపక్కల ప్రాంతాలలో ఎంతో మంది నివాసులు సాయంత్రం వేళ ఇక్కడికి వచ్చి సేద తీరుతుంటారు. స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెరువుల అభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కాలనీవాసులు కోరుతున్నారు.శని ఆదివారాలలో చుట్టుపక్కల కాలనీవాసులు ప్రజలు చిన్నారులు ఇక్కడికి చేరుకొని సమయాన్ని గడుపుతూ ఉంటారు అయితే ఇక్కడ మౌలిక వసతుల విషయంలో కూడా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు సరైన ఏర్పాట్లు లేక చాలామంది వెనుతిరిగి వెళ్లిపోవడం గమనార్హం. ప్రస్తుతం ఈ చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ను అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు.

# కాంగ్రెస్ కులగణన సర్వే పెద్ద బోగస్

**నారాయణపేట 06 ఫిబ్రవరి (వార్తాప్రభ)** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే మొత్తం తప్పుల తడకగా ఉందని బీజేపీ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో కుల గణన సర్వే పై పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ బీసీ కుల శాతం పూర్తిగా తగ్గించి తప్పుడు లెక్క చూపుతుందని గత ప్రభుత్వం లో సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ లు 53 శాతం ఉంటే కాంగ్రెస్ చేసిన కుల గణన సర్వేలో 42 శాతం ఉన్నట్లు తప్పుడు లెక్కలు చెబుతున్నారు. పది సంవత్సరాల్లో జనాభా పెరుగుతుంది కానీ తగ్గదు అలాంటిది బీసీ కుల జనాభా దాదాపు పది శాతం తగ్గినట్లు లెక్కలు చెబుతున్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# దేశ సంక్షేమ పెన్నిధి "మోడీ" చిత్రపటానికి పాలాభిషేకం




**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ):** వికసిత్ భారత్ బడ్జెట్ లో భాగంగా గురువారం మియాపూర్ డివిజన్ లోని ఆర్.బి.ఆర్ అపార్ట్మెంట్స్ లో కేంద్ర బడ్జెట్ పేదల బడ్జెట్ 2025 – 2026 కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ఈ బడ్జెట్లో ప్రవేశపెట్టడం జరిగింది,మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సీనియర్ నాయకులు పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది,బీజేపి ఓబీసీ అర్బన్ జిల్లా అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్,బీజేపి రాష్ట్ర మాజీ కౌన్సిల్ మెంబర్ కలివేముల మనోహర్,రంగారెడ్డి జిల్లా గీత సెల్ కన్వీనర్ టి రవి గౌడ్,ఎస్టి మోర్చా జిల్లా జనరల్ జనరల్ సెక్రెటరీ విజేందర్ సింగ్ , డివిజన్ మాజీ అధ్యక్షులు ఆకుల మహేష్, మాణిక్యరావు,రంగారెడ్డి జిల్లా అర్బన్ కౌన్సిల్ సభ్యులు చాడ కిరణ్ కుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు సురేష్ ముదిరాజ్,కోడెల ప్రసాద్ రాఘవేంద్ర,మన్యం,దేవిడ్,వెంకటట్ శీను,రాము, రాహుల్,మహేష్ యాదవ్,ముఖేష్ గౌడ్,భాషా పతి,చందు నాగేశ్వరరావు,సూర్య నాయక్,అప్పారావు ,ప్రభాకర్,రమేష్,అభిషేక్,మొదలగువారు పాల్గొన్నారు.

# హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కెపి వివేకానంద్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, మాజి మంత్రి సత్యవతి రాథోడ్ లు పార్టీ విప్ లుగా నియమితులైన సందర్భంగా గురువారం హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని సద్వినియోగం చేసుకుంటూ, చట్టసభలలో పార్టీ శ్రేయస్సు కోసం అంకితభావంతో పని చేస్తామని తెలిపారు. ప్రజాసేవకు ఈ పదవి మరింత మార్గదర్శకంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం హరీష్ రావు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, మాజి మంత్రి సత్యవతి రాథోడ్ లకు తన శుభాకాంక్షలు తెలియజేస్తు వారికి ఈ అవకాశం కల్పించిన కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ శ్రేయస్సు కోసం బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు.

# కాంగ్రెస్ కులగణన సర్వే పెద్ద బొకస్

## పోషల్ వినోద్బిజేపి పార్టి పట్టణ అధ్యక్షుడు

**నారాయణపేట 06 ఫ్రిబ్రవరి (వార్తాప్రభ)** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే మొత్తం తప్పుల తడకగా ఉందని బీజేపీ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో కుల గణన సర్వే పై పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ బీసీ కుల శాతం పూర్తిగా తగ్గించి తప్పుడు లెక్క చూపుతుందని గత ప్రభుత్వం లో సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ లు 53 శాతం ఉంటే కాంగ్రెస్ చేసిన కుల గణన సర్వేలో 42 శాతం ఉన్నట్లు తప్పుడు లెక్కలు చెబుతున్నారు. పది సంవత్సరాల్లో జనాభా పెరుగుతుంది కానీ తగ్గదు అలాంటిది బీసీ కుల జనాభా దాదాపు పది శాతం తగ్గినట్లు లెక్కలు చెబుతున్నారు. ఇతర కులను బీసీలో చేర్చి ఎక్కువ చూపడం బీసీ లకు అన్యాయం చేయాలని చూస్తే చూస్తూ ఎవరు కుర్చోరని కాంగ్రెస్ కు బీసీ ల గుణపాఠం తప్పదని బిజేపి పార్టి పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ కుల గణన కు బీజేపీ వ్యతిరేకం కాదు కాని తప్పుడు లెక్కతో తక్కువ చూపడం వ్యతిరేకం అన్నారు. కులాలను విడగొట్టడం చిల్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చేపట్టిన కుల గణన సర్వే వెనక కుట్ర దాగుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో మొత్తం మీద క్రిస్టియన్ లు లేనట్లు చూపుతూ వారిని ఎస్సీ కులాలతో కలిపినారు. మరి క్రిస్టియన్ లు లేనప్పుడు చర్చి లు ఎందుకు వాటిని ప్రభుత్వ పరం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కుల గణన సర్వేలో మెజార్టీ గా ఉన్న కులాలు ముదిరాజ్ ల తర్వాత యాదవ్ లు గౌడ్ ల ను జనాభా తక్కువ చూపడం ముదిరాజ్ లు బీసీ డి నుండి ఏ లోని మార్చాలని కుర్వ యాదవ్ లు ఎస్సీ రిజర్వేషన్ లు కల్పించాలని చేస్తున్న తరుణంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిక్కుల్లో పడుతున్న బావనంతో అట్టి కులాలను తప్పుడు లెక్కలతో తక్కువ చూపుతూ తప్పించుకుంటుందని ఈ కుల గణన నుండి బీసీ లకు ఎక్కడ న్యాయం జరగలేదని అదేవిధంగా బీసీ కమిషన్ కూడా కుల గణన సర్వే ను తప్పు పట్టిందని గుర్తు చేశారు మాజీ పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య బీసీ లకు ఈ విధమైన అన్యాయం చేస్తే బీసీలమంత ఏకమై ప్రభుత్వం పై పెద్ద ఎత్తున ఉద్యమం చేపడమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సత్య నారాయణ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఎడిటోరియల్

## జగన్ మారలేదు...ఇంకా అదే భ్రమలలో ఉన్నారు !

అధికారంలో ఉన్నపుడు అదొక మత్తుగా గమ్మత్తుగా ఉంటుంది. అందలం ఎక్కిన వారిని అదే చివరికి చిత్తు చేస్తుంది. ఎపుడైతే అధికారం మత్తు వదులుతుందో వాస్తవాలు కళ్ళ ముందు కనిపిస్తాయి. అపుడు ఎవరేమిటి అన్నది కూడా బాగానే అర్ధం అవుతుంది అంటారు. విపక్షంలో ఉన్న వారు పక్కాగా నేల మీదనే నిలబడతారు అని చెబుతారు. కానీ వైసీపీ అధినేత వైఎస్ జగన్ విషయంలో ఇది తప్పు అవుతోందా అన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే ఆయన ఇంకా తాను మారలేదు అని తన ప్రకటనల ద్వారా రుజువు చేసుకుంటున్నారు అని అంటున్నారు. వైసీపీ 2019లో అధికారంలోకి వచ్చిన కొత్తలో అయితే ముప్పయ్యేళ్ళు మనదే అధికారం అని జగన్ ఇచ్చిన భారీ స్టేట్మెంట్ అందరికీ ఆకట్టుకుంది. ఎక్కువ మంది దానిని నమ్మారు కూడా. అయితే వారు కూడా కనీసం రెండు టెర్ములు జగన్ కి పవర్ ఖాయమని అనుకున్నారు. కానీ అధికారం అద్భుతమైన మెజారిటీతో దక్కడంతో వైసీపీ అధినాయకత్వం నేల విడిచి చేసిన సాము వల్ల ఘోర ఓటమిని అయిదేళ్ళకే మూటకట్టుకుని తాను ఉన్న చోటకే తిరిగి వచ్చి చేరింది. ఎక్కడ 151 సీట్లు మరెక్కడ 11 సీట్లు. దాంతో వైసీపీ ఆత్మ పరిశీలన చేసుకుంటుందని అంతా భావించారు. జరిగిన పొరపాట్లను పునరావృత్తం కాకుండా చూసుకుని జనం వద్దకు వెళ్తుందని కూడా అనుకున్నారు. కానీ వైసీపీ అధినాయకత్వం మాత్రం మళ్లీ అదే పాట పాడుతోంది. ముప్పయ్యేళ్ళ సీఎం అని అంటున్నారు జగన్. జగన్ చెప్పిన ఈ మాటే ఇపుడు ప్రత్యర్ధి పార్టీలకు ఆయుధంగా మారుతోంది. ఎన్నికలు జరిగి ఏడాది కాలేదు. వైసీపీకి కళ్ళ ముందే ఘోర ఓటమి ఉంది. సరే రాజకీయాల్లో ఆశావాదం మంచిది అనుకున్నా మరీ ఊహల్లో విహరించకూడదు అని కూడా అంటారు కదా. అలా చూస్తే కనుక జగన్ ఇచ్చిన ఈ ప్రకటన వల్ల రాజకీయ లాభం కంటే విమర్శలే ఎక్కువగా వస్తున్నాయని అంటున్నారు. ఇక జగన్ ముప్పయేళ్ళ సీఎం అన్నది ప్రాక్టికల్ గా ఆలోచిస్తే ఆయన వయసు ఇపుడు 52 ఏళ్ళు. మరో నాలుగేళ్ళకు కానీ ఏపీలో ఎన్నికలు ఉండవు. అప్పటికి 56 ఏళ్ళ వారుగా జగన్ ఉంటారు. అక్కడ నుంచి వరసబెట్టి వైసీపీ గెలిచినా ముప్పయ్యేళ్ళ పాటు అంటే జగన్ దాదాపుగా తొమ్మిది పదుల వయసు దాకా సీఎం గానే ఉంటారా జనాలు ఆయననే ఉంచుతారా అంటే ఈ రకమైన ఆలోచన తర్కానికి సైతం అందడం లేదు చంద్రబాబుని ఒక వైపు వయసు మీద పడిన వారు అని డెబ్బయి ఏళ్ళు ఉన్నప్పటి నుంచే వైసీపీ నేతలు ర్యాగింగ్ చేస్తూ వస్తున్నారు. మరి ఈనాటి కాలానికే బాబు వైసీపీ వారికి ముసలోడు అయితే యూత్ ఆలోచనలు జెట్ స్పీడ్ తో పరుగులు తీస్తున్న వేళ రానున్న కాలమంతా టెక్నాలజీ డామినేట్ చేసే క్రమంలో ట్రెడిషనల్ మెథడ్స్ కి అంతటా చెక్ పెడుతూ దూసుకెళ్ళే ఫ్యూచర్ జనరేషన్ కి జగన్ అన్న వారు వయోవృద్ధుడు అయినా ముద్దుగా ఎప్పటికీ సీఎం గా కనిపిస్తారా వారే ఒప్పుకుని ఓటేస్తారా అన్నది ఒక చసరే అదీ నిజమేనని అనుకుని సరిపెట్టుకున్న గుర్రం ఎగరావచ్చు అని సర్దిచెప్పుకున్నా ఇపుడు వైసీపీ ఉన్న పరిస్థితులు ఏమిటి అన్నది ఆకళింపు చేసుకోవాలి కదా అన్న చర్చ సాగుతోంది. బాబుకు వారసుడిగా బలంగానే లోకేష్ ఎదుగుతున్నారు. అందరి ఆలోచనలను తల్లకిందులు చేస్తూ తన సమర్ధతను చాటుకుంటున్నారు. అలా టీడీపీకి లోకేష్ బలమైన నేతగా దూసుకుని రావడం ఖాయం. పవన్ కళ్యాణ్ ఆయన జనసేన కూడా ఉండనే ఉంటాయి. ఆయన బలాన్ని తక్కువగా అంచనా వేయలేరు. రానున్న రోజులలో ఏ జూనియర్ ఎన్టీఆర్ లాంటి వారో పార్టీ పెట్టి ముందుకు రావచ్చు. లేక మరింతమంది బలవంతులు సామాజిక రాజకీయ శక్తివంతులు రంగంలోకి దూకవచ్చు. అందువల్ల ముప్పయ్యేళ్ళ సీఎం కల అటుంచితేనే మంచిది అని జగన్ కి సూచనలూ వస్తున్నాయి. ముందు 2029 ఎన్నికలు ఎలా గెలవడం అన్నది ఆలోచించాలని సూచిస్తున్నారు. దాని కంటే ముందు 2026లో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కూడా కోరుతున్నారు. ఇక పార్టీ క్యాడర్ కి బూస్టింగ్ ఇచ్చేందుకు ఈ తరహా ప్రకటనలు బాగున్నా పార్టీని ఫోర్ ఫ్రంట్ లో నిలబెట్టేది మాత్రం యాక్షనే అని అంటున్నారు. జగన్ మరోసారి 2014 నాటి లీడర్ గా మారాలి. జనంలోకి రావాలి మమేకం కావాలి. పార్టీ క్యాడర్ ని దగ్గరకు తీయాలి. లీడర్స్ కి భరోసా ఇవ్వాలి. ఇవన్నీ చేసుకుంటే వచ్చే ఎన్నికల్లో ఆశలు ఉంటాయి. అయితే నేల విడిచి సాము చేసే చందంగా విపక్షంలో ఉంటే మాత్రం ప్రత్యర్థి పార్టీల నుంచి ఎద్దేవాలే మిగులుతాయని కూడా అంటున్నారు.

# జగన్ కు ఓటేస్తే.. పశుపతికి ఓటు వేసినట్టేనని రాష్ట్ర ప్రజలు భావించారు..

## ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకొని రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారు..



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జగన్ ఓటమిపాలై ఇంకా ఏడాది కూడా కాలేదు. పాపం అప్పుడే భ్రమల్లో జీవిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి తన పార్టీలోని మిగిలిన నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడిన మాటలు పై బుద్దా జాలి వ్యక్తం చేశారు. 8 నెలల తర్వాత జగన్ నిద్రలేచిమాట్లాడుతుంటే దెయ్యాలు.. వేదాలు వర్ణించినట్టు ఉందనిగత ఐదేళ్లు నేరస్తులతో పాలన చేశారని.ప్రజలు జగన్ పాలన చూసి కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదనే విషయాన్ని మర్చిపోతే ఇలాగే మట్కాడతారని బుద్దా అన్నారు. గురువారం ఉదయం బుద్దా వెంకన్న తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన జగన్మోహన్ రెడ్డి వాలకంపై జాలి చూపారు. 30 సంవత్సరాలు నేనే సిఎం అని భ్రమలో జగన్మోహన్ రెడ్డి ఉన్నారు..జగన్ ను మానసిక వైద్య నిపుణులకు చూపించాల్సిందిగా జగన్మోహన్ రెడ్డి భార్య భారతి ని కోరుతున్నామన్నారు.సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి తీరుతాం..జగన్ మాటలకు వైసీపీ నేతలే విస్తుపోతున్నారని ఎద్దేవా చేశారు.అధికారంలో ఉండగా కార్యకర్తలకు జగన్ కు గౌరవాన్ని ఇవ్వలేదు..జగన్ పాలనలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీ లు తప్ప ఎవరూ సంతోషంగా లేరని అందుకే ప్రజలు కేవలం 11 స్థానాలకే పరిమితం చేశారని బుద్దా వెంకన్న గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎవరి భూమి ఐనా కబ్జాకు గురైందా..? జగన్ హయాంలో రాష్ట్రమంతా కబ్జాదారులదే రాజ్యంగా మారిందన్నారు.చంద్రబాబును నిద్ర లేపితే చంద్రముఖి ని లేపినట్టే అని మాట్లాడుతున్న జగన్ కు ప్రజలు తరస్కరించి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. జగన్కు దమ్ముంటే అసెంబ్లీ కి వెళ్లి ప్రజల పక్షాన మాట్లాడాలని బుద్దా సలహా ఇచ్చారు.జగన్ పాలనలో అసెంబ్లీ లో మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారు.కూటమి ప్రభుత్వంలో మహిళలను గౌరవిస్తారు, మీలా కించపరిచేలా వ్యాఖ్యలు చేయరని అందుకే జగన్ ఈ సారి ఎన్నికల్లో పోటీ చేస్తే 11 సీట్లు కూడారావని బుద్దా జ్యోతిష్యం చెప్పారు.

# పారిశుద్ధ్య నిర్వహణకు మినీ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు






**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణకు మినీ ట్రాన్స్ఫర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా సాంబమూర్తి రోడ్, ధర్నా చౌక్, పూర్ణానంద పేట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం సాంబమూర్తి రోడ్లో ఏర్పాటుచేసిన మినీ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ను పరిశీలించారు, అటువంటి గార్బేజ్ స్టేషన్లు నగరంలో అవసరమైన ప్రతి చోట ఏర్పాటు చేయాలని, సాంబమూర్తి రోడ్ లో ఉన్న మినీ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ముందు అందంగా కనిపించేందుకు, కాలుష్యాన్ని అరికట్టేందుకు పచ్చటి మొక్కల్ని పెట్టే ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సాంబమూర్తి రోడ్డు వద్ద గల పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించారు. నిత్యం పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రంగా, మరమ్మతులు లేకుండా చూసుకోవాలని అధికారాలను ఆదేశించారు.పూర్ణానంద పేట్ పర్యటించి రోడ్ల పైన ఎటువంటి ఆక్రమణలు జరగకుండా, వ్యాపారస్తులు వారి ప్రాంతాలలోనే వారు వ్యాపారాలు చేసుకునేటట్టు చూసుకోవాలని, ట్రాఫిక్ అంతరాయం ఉన్న అక్రమాణాలను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. ధర్నా చౌక్ వద్ద గల అన్న క్యాంటీన్ ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్ణిత సమయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా అన్న క్యాంటీలను తెరవాలని. నిర్ణిత టోకెన్లు అన్ని ప్రజలకు అందేటట్టు అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానెర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, జోనల్ కమిషనర్ ప్రభుదాస్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి సత్యకుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పార్క్స్) చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన ఎన్.టి.ఆర్. జిల్లా పోలీసులు.



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరములో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా గురువారం భవానీపురం ఎస్.డి.యం.వై.ఆర్.ఆర్ హైస్కూల్ లో ట్రాఫిక్ మీద అవగాహన కల్పించు కార్యక్రమంలో భాగంగా స్కూల్ యాజమాన్యం మరియు ""వీడు""" ""స్వచంద సంస్థ"" ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కయక్రమంలో ఎస్. వి. రాజ శేఖర్ బాబు, ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమీషనర్ ఉత్తర్వులు అనుసరించి, ట్రాఫిక్ డి సి పి ఆదేశాలు, ట్రాఫిక్ ఏ డి సి పి సూచనల మేరకు ఒకటవ ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ పి. శివరామ క్రిష్ణ పాల్గొని రహదారి భద్రత నియమాల గురించి అనగా ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు విధిగా శిరస్త్రాణం ధరించుట వల్ల వారి విలువైన ప్రాణములు కాపాడుకోవాలని చెబుతూ అవగాహన కల్పిస్తూ, రోడ్డు మీద ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు పై ఏర్పాటు చేసిన వేగ పరిమితి, ప్రవేశము నిషిద్ధము, పార్కింగ్ నిషేదము, వాహన పార్కింగ్ ప్రదేశము మరియు ఇతర సమాచార సూచిక బోర్డు లను అనుసరించి సురక్షితముగా వాహనములు నడపాలని తెలిపారు. అదే విధముగా పాఠశాల విద్యార్థులను తీసుకొని వచ్చు వారి తల్లితండ్రులు కూడా విధిగా శిరస్త్రాణం ధరించాలని, సీటు బెల్ట్ ధరించాలని పేరెంట్స్ మీటింగ్ తెలిపిపారు.అదేవిధముగా నున్న గ్రామంలో అజిత్ సింగ్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఐ డి ఎస్ రాజు మరియు నున్న శాంతి భద్రతల పోలీస్ స్టేషన్ వారితో కలిసి గురువారం నున్న గ్రామం చెరువు సెంటర్ వద్ద రహదారి భద్రత నిభందనలపై రెడియంట్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు రహదారిపై ఉండే సమాచార సూచిక బోర్డుల యొక్క ఉపయోగం గురించి, శిరస్త్రాణం ధరించుట వలన కలిగే రక్షణ గురించి మరియు రోడ్డుపై ప్రయాణించినప్పుడు రోడ్డు పై వేసిన మార్కింగ్ గుర్తుల గురించి మరియు సిగ్నల్ లైట్స్ ఫంక్షన్ గురించి వివరించారు. అదే విధముగా పాఠశాల విద్యార్థులను తీసుకొని వచ్చే వారి తల్లితండ్రులు కూడా విధిగా శిరస్త్రాణం ధరించాలని, సీటు బెల్ట్ ధరించాలని పేరెంట్స్ మీటింగ్ లో తెలిపినారు. ఈ కార్యక్రమంలో వీడు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు వాసు, ట్రాఫిక్ పోలీసులు స్కూల్ యాజమాన్యం వారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇది అరాచక పాలన కాదా?: వైఎస్ జగన్



**అమరావతి ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏపీలో కూటమి అరాచక పాలన చేస్తోందని మండిపడ్డారు. ఇటీవలి మున్సిపల్ ఎన్నికల్లో ఏం జరిగిందో అందరూ చూశారు. ఒక్క స్థానం ఉన్న టీడీపీకి డిప్యూటీ మేయర్ పదవి ఎలా వచ్చింది? అని ప్రశ్నించారు. ఏదో గొప్పగా సాధించామని ఆయన చెప్పుకుంటున్నారు.. అందుకు సిగ్గుపడాలి అని ఘాటు విమర్శలు చేశారు.వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తాడేపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ..'తిరుపతిలో మున్సిపల్ ఎన్నికల సమయంలో ఏం జరిగిందో రాష్ట్రం మొత్తం చూసింది. ఒక్క స్థానం ఉన్న టీడీపీకి డిప్యూటీ మేయర్ పదవి ఎలా వచ్చింది?. వైఎస్సార్‌సీపీ వాళ్లను బెదిరించి.. పోలీసుల సమక్షంలోనే దాడి చేశారు. ఓటు హక్కు ఉన్న ఎమ్మెల్సీని సైతం కిడ్నాప్ చేశారు. చివరకు.. వాళ్లకు వాళ్లే గెలిచినట్లు ప్రకటించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే.గతంలో వైఎస్సార్‌సీపీ హయాంలో తాడిపత్రిలో ఎన్నికల పారదర్శకంగా జరిపాం. టీడీపీ 2 స్థానాల్లో ఎక్కువగా ఉన్న జగన్ ఏం రాజకీయం చేశారో చూడాలి. హ్యాట్సాఫ్ జగన్ అని అక్కడి టీడీపీ ఇంఛార్జి చెప్పారు. అధికార బలం ఉందని దోచేయడం దుర్మార్గం అవుతుంది. హిందూపురంలో జరిగింది చూశాం. చంద్రబాబు బావమరిది(బాలకృష్ణను ఉద్దేశించి..) కన్నుసన్నల్లోనే ఎన్నిక జరిగింది. ఏదో గొప్పగా సాధించామని ఆయన చెప్పుకుంటున్నారు.. అందుకు సిగ్గుపడాలి. నందిగామలో ఓ మంత్రి కార్పొరేట్ల ఇంటికి వెళ్లి బెదిరించారు. అలాంటప్పుడు ఎన్నికలు ఎందుకు? నేరుగా డిక్లేర్ చేసుకోవచ్చు కదా?. రెడ్‌బుక్ రాజ్యాంగంతో గవర్నరెన్స్.. విధ్వంసం కాదా?. ప్రశ్నిస్తే దాడులు చేయడం విధ్వంసం కాదా? అని ప్రశ్నించారు.

# ముద్రగడకు సంఘీభావం తెలిపిన కాపు నేతలు

**కిర్లంపూడి ,ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** కాపు ఉద్యమనేత,వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు ముద్రగడ పద్మనాభంకు మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పేర్ని నాని, కొట్టు సత్యనారాయణ,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, తదితరులు బుధవారం సాయంత్రం కాకినాడ జిల్లా, కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి చేరుకుని సంఘీభావం తెలిపారు...ఈసందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ..ముద్రగడ ఇంటి మీదకు ఒక వ్యక్తి అర్ధరాత్రి వచ్చి జనసేన పార్టీ కార్యకర్తను అంటూ బీభత్సం సృష్టించడాన్ని తీవ్రంగా ఖండించారు కాపు ఉద్యమాన్ని నడిపి,అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్న ముద్రగడపై జరిగింది చిన్న దాడి అని అనుకోవడం లేదన్నారు.

# అమ్మ అమృత వాక్కులు

వెన్నెలమ్మ చల్లదనము
సన్నజాజి మెత్తదనము
మిన్నగా ఇల చాటలోయ్!
కన్నవారి గొప్పతనము
మల్లెపూవు తెల్లదనము
పల్లెసీమ పచ్చదనము
ఎల్లరికీ ఇష్టమోయి!
పిల్లల చిరు దరహాసము
వెన్నముద్ద నవనీతము
ఉన్న ఊరు ప్రాణ సమము
ఎన్ని ఉన్నా బ్రతుకులో
అన్ని సున్న లేక దైవము
గొప్ప వారి సహవాసము
అప్పులు లేని జీవితము
ఎప్పటికైనా క్షేమము
మెప్పు ఉండును ఖచ్చితము
తుచ్ఛమైన వాటి కొరకు




తచ్చాడ కూడదు తుదకు
మచ్చ లేని మానవులు
అచ్చంగా మహనీయులు

గద్వాల సోమన్న
9966414580

# సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులు దగ్ధం



**రెడ్డిగూడెం ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెం మండలం, తాడిగూడెంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ మద్దిరెడ్డి మాధవరెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. ఈ బడ్జెట్ తో రైతులకు, వ్యవసాయ కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కి నరేంద్ర మోడీ తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణా వర్సిటీ మహిళా హ్యాండ్ బాల్ విజేత కేబిఎన్ కళాశాల జట్టు




**విజయవాడ పశ్చిమ,జనవరి 6:(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల మహిళ హ్యాండ్ బాల్ పోటీలలో కేబిఎన్ కళాశాల విజేతగా నిలిచిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. నాకౌట్ పద్ధతిలో జరిగిన ఈ పోటీల్లో తమ కళాశాల ఆంధ్ర లయోలా, సిద్ధార్థ మహిళా, డాక్టర్ ఎల్. హెచ్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్లపై అత్యుత్తమ ప్రతిభ కనబరచి, అధిక పాయింట్లు సాధించి, ఛాంపియన్ షిప్ కైవసం చేసుకుందన్నారు. మేజర్ మమ్మీ స్వామి (ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్ హెచ్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మైలవరం) త్వరలో తమిళనాడులో జరుగబోయే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొనేందుకు కృష్ణ యూనివర్సిటీ మహిళా హ్యాండ్ బాల్ జట్టును ఎంపిక చేశారు. ఎస్ కే పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, కేబిఎన్ కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి. హేమచంద్రరావును అభినందించి, సత్కరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసారు..

# పారా వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని ,బైరెడ్డి



**కనిగిరి ఫిబ్రవరి 6 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు పారా వెంకటేశ్వర్లు, శ్రీమతి సరస్వతి దంపతుల కుమార్తె వెంకట నాగ దివ్య ను మండలంలోని చిలంకూరు గ్రామ వాస్తవ్యులు మలినేని శ్రీనివాసులు (లేట్) లక్ష్మీ దంపతుల ఏకైక కుమారుడు శ్రీకాంత్ ల ప్రధానం కార్యక్రమం గురువారం కొండారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ ప్రధానం కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని వధువు వెంకట నాగ దివ్య ను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు రెక్కల రమణారెడ్డి, వగ్గంపల్లి టిడిపి నాయకులు, వగ్గంపల్లి మాజీ ఉప సర్పంచ్ చావా సుబ్బారావు, బైరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, సాగాని వెంకటయ్య, పారా వారి కుటుంబ సభ్యులు, మలినేని వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని వధువును అక్షింతలతో ఆశీర్వదించారు.

# ఈసారి ఆప్ ఆధిపత్యానికి బిజెపి గండి..?

**న్యూఢిల్లీ,** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరు గెలవబోతున్నారనే అంశంపై ఎగ్జిట్ పోల్ అంచనాలు వెలువడ్డాయి. 70 సీట్లున్న ఢిల్లీ అసెంబ్లీలో అత్యధిక సీట్లు గెలువబో తున్న పార్టీ, ఇతర పార్టీలకు ఎన్ని సీట్లు వస్తాయనే దానిపై ఎగ్జిట్ పోల్ తన అంచనాలను ప్రకటించింది.ఇందులో ఈసారి కేంద్రంలో బీజేపీ ఢిల్లీలో ఆప్ ఆధిపత్యానికి గండి కొట్టబోతున్నట్లు తెలిపింది. ఎగ్జిట్ పోల్ ప్రకారం 70 సీట్ల ఢిల్లీ అసెంబ్లీలో బీజేపీ ఈసారి ఏకంగా 35 నుంచి 40 సీట్లు దక్కించు కోబోతున్నట్లు తెలిపింది.అలాగే అధికార ఆప్ కు 32 నుంచి 37 సీట్లు లభించబో తున్నట్లు వెల్లడించింది. కాంగ్రెస్ పార్టీకి 0 నుంచి 1 సీటు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిపింది. దీంతో గత మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ఊపుమీ వున్న ఆప్ ఆధిపత్యానికి గండిపడటం ఖాయమని ఎగ్జిట్ పోల్ తేల్చేసింది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి ఆప్, బీజేపీ మధ్య గట్టి పోరు సాగింది. ఇరు పార్టీలు విజయం కోసం తీవ్రంగా ప్రయత్నించారు. కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ వరుసగా నాలుగోసారి ఢిల్లీలో అధికారం దక్కించు కునేందుకు శ్రమించారు.అయితే కేంద్రంలో మూడో సారి గెలిచినా ఢిల్లీని గెలవలేకపోతు న్నారన్న అపప్రదను పోగొట్టు కునేందుకు బీజేపీ నేతలు పక్కా వ్యూహాలు రచించారు. ఈ నేపథ్యంలో ఎగ్జిట్ పోల్ అంచనాలు కాషాయ దళంలో ఊపుతెచ్చాయి.

# స్వామి వివేకానంద స్ఫూర్తితో తలెత్తి - మేల్కొని - ఆలోచించు అనే అంశంపై అవగాహన సదస్సు

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (అటానమస్)లోకళాశాలలో గురువారం స్వామి వివేకానంద స్ఫూర్తితో తలెత్తి మేల్కొని ఆలోచించు నినాదంతోప్రస్తుత సమాజంలో విద్య యొక్క ఆవశ్యకతపై బీ.టెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసిన శ్రీ సి.ఏ కె.ఎం. పద్మనాభన్ (ఫార్మర్ డైరెక్టర్ ఓ.ఎన్.జి.సి ఆర్.ఐ.ఎన్.ఎల్), విద్యార్థుల ఉద్దేశిస్తూ విద్య కేవలం జ్ఞానాన్ని సంపాదించడమే కాకుండా విమర్శనాత్మక ఆలోచనసృజనాత్మకత జీవన నైపుణ్యాలను అభివృద్ధి పరిచేలా ఉండాలని తద్వారా వ్యక్తిగత మానసిక వృద్ధి జరిగి బాధ్యతాయు తంగాజ్ఞానవంతమైన ప్రపంచ పౌరులుగా ఉంటారని, అప్పుడే సమాజానికి తమ వంతు బాధ్యతగా సామాజిక సమస్యలనుపరిష్కరించే దిశలో ఆవిష్కరణలను సాధించగలమని, ఎదురయ్యే ప్రతి సవాళ్లను సునాయాసంగా అధిరోహించగలమన్నారు. భవిష్యత్తును బంగారు మయంగా మార్చుకోవచ్చునని వివిధ వ్యక్తుల గూర్చి వివరిస్తూ విద్యార్థి దశలో వివిధ నైపుణ్యాలనుపెంచుకోవాలని కోరుతూ ప్రసంగించారు. ఈ





కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సరవణ కుమార్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్డాక్టర్ సి.ఏ చిత్త అమర్ సుధీర్ , వైస్ ప్రిన్సిపాల్, అకడమిక్, డాక్టర్ ఏ పతంజలి శాస్త్రి , ఇంగ్లీష్ విభాగాధిపతిడాక్టర్ ఏ రమాదేవి , మెకానికల్ విభాగాధిపతి జి<br>సంతానం , ఎన్ వి మాళవిక, వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, ఇతరఅధ్యాపకులు మరియు బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రంప్ మాటలకు అర్థాలే వేరులే..

### గాజా ప్రకటనపై శ్వేతసౌధం వివరణ

**వాషింగ్టన్ :** గాజాను స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సర్వత్రా సంచలనం సృష్టించింది. దీనికితోడు అక్కడి పాలస్తీనా వాసులను శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిం చేస్తామని బాంబు పేల్చారు. దీనిని పలు వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా మిత్ర దేశాలైన సౌదీ, జోర్డాన్‌లు కూడా దీనిని వ్యతిరేకించాయి. దీంతో అమెరికా ప్రభుత్వం నష్టనివారణ చర్యలు చేపట్టింది. తాజాగా శ్వేతసౌధం ప్రతినిధి కారోలైన్ లెవెట్టి దీనిపై స్పందిస్తూ ట్రంప్ వ్యాఖ్యల అర్థాన్ని వివరించారు. తాత్కాలికంగా మాత్రమే వారిని ఇతర ప్రాంతాలకు మారుస్తామని చెప్పారు. “ట్రంప్ దీనిని చాలా స్పష్టంగా చెప్పారు. పాలస్తీనా శరణార్థులకు ఈ ప్రాంతంలో మా మిత్రదేశాలైన ఈజిప్ట్, జోర్డాన్‌లు ఆశ్రయం ఇస్తాయని ఆశిస్తున్నాను. అప్పుడే వారి ఇళ్లను మేము పునర్‌నిర్మిం చగలం. ఈ విషయంలో ఇప్పటికే అధ్యక్షుడు ఓ స్పష్టతనిచ్చారు. వారిని తాత్కాలికంగా మాత్రమే గాజా నుంచి బయటకు తరలిస్తారు. ఆ ప్రదేశం మొత్తం శిథిల భవనాలతో నిండిపోయింది. ప్రస్తుతం ఆ ప్రదేశం మనుషులకు నివాసయోగ్యం కాదు. ఇలాంటి పరిస్థితుల్లో వారిని అక్కడే ఉండాలనడం దారుణం. అదే సమయంలో అమెరికా దళాలు అక్కడికి వెళ్ల కూడదన్న దానికి ట్రంప్ కట్టుబడి లేరు. గాజా పునర్నిర్మాణంలో అమెరికా భాగం కావాలని బలంగా కోరుకుంటున్నారు. ఈ ప్రాంతంలో స్థిరత్వాన్ని కొనసాగించాలను కొంటున్నారు. అలాగని అమెరికా ప్రజల సొమ్మును ఇక్కడ పెట్టుబడిగా పెడతారని అర్థం కాదు. ట్రంప్ ఈ ప్రపంచంలోనే అత్యుత్తమ డీల్ మేకర్. ఈ ప్రాంతంలోని మా భాగస్వాములతో ఆయన ఓ ఒప్పందం చేసుకొంటారు” అని ఆమె వెల్లడించారు. బందీలు మొత్తాన్ని విడిపిం చడానికి అమెరికా కట్టుబడి ఉందని ఆమె పునరుద్ఘాటించారు.

## భారత్‌కు ట్రంప్ మిత్రుడా..?శత్రువా..?: జైశంకర్ సమాధానమిదే

**ఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జాతీయవాది అని విదేశాంగమంత్రి ఎస్. జైశంకర్ అభివర్ణించారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ట్రంప్ విధానాలు గణనీయమైన మార్పు తీసుకురావొచ్చని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన హన్సరాజ్ కాలేజ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. “ఇటీవల జరిగిన ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి నేను హాజరయ్యాను. మనకు ఎంతో గౌరవం లభించింది. ఆయనొక జాతీయవాది అని నేను విశ్వసిస్తున్నాను” అని జై శంకర్ అన్నారు. ట్రంప్ భారత్‌కు మిత్రుడా..? శత్రువా..? అని అడిగిన ప్రశ్నకు పైవిధంగా బదులిచ్చారు. ట్రంప్ విధానాలతో ప్రపంచ వ్యవహారాల్లో గణనీయమైన మార్పులు వచ్చే అవకాశాలున్నప్పటికీ.. భారత్ మాత్రం దేశ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. “అమెరికాతో మనం బంధం బలంగా ఉంది. ప్రధాని మోదీకి ట్రంప్‌తో మంచి స్నేహముంది” అని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా భారత్ ప్రభావం పెరుగుతోందన్నారు. “కొందరు భారతీయేతరులు తమను తాము భారతీయులుగా చెప్తున్నారు. విమానంలోనో, ఇంకోచోటో తమకు సీటు దక్కేందుకు అది ఉపయోగపడుతుందని భావిస్తున్నారు” అని అన్నారు. అలాగే మంత్రి తన కెరీర్ గురించి మాట్లాడారు. “నేను ఒక బ్యూరోక్రాట్‌ను అవుతానని అనుకోలేదు. నా రాజకీయ ప్రవేశం అనూహ్యంగా జరిగింది. అది అదృష్టమే అనుకోండి. అదంతా మోదీజీ వల్లే. నో అని చెప్పలేనివిధంగా నేను రాజకీయాల్లోకి వచ్చేలా ఆయన ప్రోత్సహించారు” అని గుర్తుచేసుకున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారానికి భారత్ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కో రూబియోతో ఆయన భేటీ అయ్యారు. అగ్రరాజ్య విదేశాంగ మంత్రిగా రూబియో బాధ్యతలు స్వీకరించిన గంట లోపే ఈ సమావేశం జరగడం గమనార్హం. దాదాపు గంటకు పైగా వీరిద్దరూ భేటీ అయ్యారు. భారత్ - అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేత మయ్యే దిశగా పలు అంశాలపై వీరు చర్చలు జరిపారు.

## మైనారిటీ సంక్షేమానికి కేంద్ర నిధులు రాబట్టుకోవాలి

**తెలంగాణ నుంచి రావాల్సిన రూ.50 కోట్లు పై దృష్టి సారించాలి**

**మైనార్టీ సంక్షేమ శాఖ సమీక్షలో అధికారులను ఆదేశించిన మంత్రి ఫరూక్**



**అమరావతి ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి ఉద్దేశించిన ప్రణాళికల అమలుకు కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను రాబట్టుకునేందుకు ఢిల్లీకి వెళ్లి సాధించాలని మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయంలోని తన ఛేషీ లో మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్, కమిషనర్ శ్రీధర్, తదితర అధికారులతో మంత్రి సమీక్ష చేశారు. 2024-2025 బడ్జెట్లో కేటాయించబడిన నిధులను విడుదల చేయించుకోవడంతో పాటు, 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి త్వరలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మైనార్టీ శాఖకు కావాల్సిన ఆర్థిక బడ్జెట్ సంబంధ విషయాలను క్రోడీకరించి పూర్తి నివేదిక రూపకల్పన చేయాలని ఆదేశించారు. సీసీటీవీలు,డ్రోన్లు, తదితర సాంకేతిక పరికరాలను అవసరమున్న చోట వినియోగించాలని సూచించారు. రంజాన్ మాసం సమీపిస్తున్న నేపథ్యంలో మసీదుల నిర్వహణకు ప్రతి నెల రూ.5000 ఆర్థిక సాయం పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గన్నవరం ఎయిర్ పోర్టు నుండి హజ్ కి వెళ్లే యాత్రికులకు రూ. 1 లక్ష ఆర్థిక సాయం పంపిణీకి సంబంధించి గైడ్లైన్స్ తయారు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ కార్యాలయాలు ఈ-ఆఫీస్ వాడాలని, పేపర్ ఫైళ్లను వెనక్కి పంపాలని ఆదేశించారు. రాష్ట్రంలోని దర్గాలు, పెద్దపెద్ద మసీదులు, హాస్టళ్లలో సీసీటీవీ లతో పర్యవేక్షణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మైనార్టీలకు సంబంధించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకి అందేలా జిల్లాల వారీగా అధికారులు సమీక్షా సమావేశాలు, క్షేత్ర పర్యటనలు చేస్తూ ప్రజా సంబంధాలు కొనసాగించాలని సూచించారు. డీఎస్సీ కోచింగ్, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఐఐటీ, నీట్ పోటీ పరీక్షలకు శిక్షణ, పూర్తయిన పిఎంజేవికే భవనాలకు సిబ్బంది, బడ్జెట్ కేటాయింపు, నంద్యాలలో ఏర్పాటు చేయబోయే స్కిల్ డెవలప్మెంట్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, సిఈడీఎం శాఖ ఏర్పాటు, త్వరలో ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ఖాళీలను ఏపీపీఎస్సీ దృష్టికి తీసుకువెళ్లి నోటిఫై అయ్యేలా చర్యలు తీసుకోవడం, ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు, ప్రజలకు సత్వర,ఖచ్చితమైన సమాచారం అందించేందుకు వీలుగా అన్ని చర్యలు చేపట్టాలని, వెబ్సైట్లను అప్డేట్ చేయాలని తదితర అంశాలపై సమీక్షలో అధికార యంత్రాంగంతో మంత్రి ఫరూక్ కూలంకషంగా చర్చించారు. తెలంగాణ నుంచి రావాల్సిన రూ. 50 కోట్లు, ఫైళ్లు,రికార్డులు పొందేందుకు హైదరాబాదుకు వెళ్లి అక్కడి అధికారులతో కలిసి రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

**హైకోర్టు బెంచి, నల్సార్, ఇంటర్నేషనల్ లా స్కూల్ ఏర్పాటుపై సమీక్ష**

కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు, రాజధానిలో నల్సార్ విశ్వవిద్యాలయం, ఇంటర్నేషనల్ లా స్కూల్ ఏర్పాటుకు సంబంధించి అవసరమైన స్థల సేకరణ, నిధుల కేటాయింపులు తదితర అంశాలపై రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్షించారు. గురువారం తన పేషీ కార్యాలయంలో న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, తదితరులతో న్యాయ శాఖకు సంబంధించి పాలనాపరమైన పలు అంశాలపై మంత్రి సమీక్ష చేశారు. హైకోర్టు బెంచి, నల్సార్, ఇంటర్నేషనల్ లా స్కూల్ కు సంబంధించి అన్ని చర్యలు వేగవంతం చేయాలని, అవసరమైతే సమావేశాలు, క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని న్యాయశాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో కొత్త కోర్టుల ఏర్పాటు, కొత్త భవనాల, క్వార్టర్స్ నిర్మాణానికి, వసతుల కల్పనకు అవసరమైన బడ్జెట్ అంచనాలను 2025-2026 బడ్జెట్ లో కేటాయింపుల కోసం నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. న్యాయ సలహా కోసం వచ్చే ఫైళ్లకు సంబంధించి వీలైనంత త్వరగా సలహా ఇవ్వాలని మంత్రి సూచించారు. న్యాయశాఖకు సంబంధించి మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వ పథకాల నుండి అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిధులు రాబట్టేందుకు సిద్ధం కావాలని ఆదేశించారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, స్పెషల్ కోర్టులు, జూనియర్ న్యాయవాదులకు శిక్షణ తో పాటు పలు అంశాలపై మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు.

## మైనారిటీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

**-ముస్లిం మైనారిటీ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ సభలో మంత్రి గొట్టిపాటి**

**అమరావతి ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఎలక్ట్రిసిటీ ముస్లిం అండ్ మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ను మైనారిటీ శాఖ మంత్రి ఎన్ ఎం డీ ఫరూక్ తో కలిసి మంత్రి గొట్టిపాటి గురువారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముస్లిం, మైనారిటీ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని వెల్లడించారు. గత ప్రభుత్వ ద్వంద విధానాలతో మైనారిటీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించి ఎటువంటి సమస్యను అయినా పరిష్కరించడానికి ఎల్ల వేళలా తాను సిద్ధంగా ఉంటానని అసోసియేషన్ ఉద్యోగులకు మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. కారుణ్య నియామకాలతో పాటు వివిధ రకాల సమస్యలను కొందరు అసోసియేషన్ నాయకులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి గొట్టిపాటి...



వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమం అనంతరం మంత్రి గొట్టిపాటితో పాటు మరో మంత్రి ఫరూక్ ను ఎలక్ట్రిసిటీ ముస్లిం అండ్ మైనారిటీస్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు అండ సీపీఐ. మోదుమూడి లలిత దేవి వర్ధంతి సభలో అక్కినేని వనజ



**మచిలీపట్నం, ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేద ప్రజలకు అండ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు నిరంతరం శ్రమించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణుల శ్రేయస్సే ఊపిరిగా, నిజాయితీ, నిబద్ధతతో అహర్నిశలు శ్రమించినా ఆదర్శ కమ్యూనిస్టు మోదుమూడి లలితాదేవి 27వ వర్ధంతి సభస్ఫురించుకోవడం మన పూర్వ జన్మ సుకృతమని కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. బుధవారం స్థానిక భాస్కరపురం సిపిఐ నాయకురాలు దేవ భక్తుని నిర్మల సభ అధ్యక్షతన మోదుమూడి లలితాదేవి 27వ వర్ధంతి సభ బుధవారం జరిగింది. సభలో వనిజ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకురాలుగా ఆమె చేసిన సేవ చాలా గొప్పదని అభివర్ణించారు. కమ్యూనిస్ట్ పార్టీ పిలుపులో భాగంగా దివి తాలూకా నుండి మచిలీపట్నంలో పార్టీ కార్యకలాపాల కోసం రావడం జరిగిందని, శ్రీహరి రావు ధర్మపత్ని ఆయన లలితా దేవి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని కొని యాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావాలతో నడుస్తున్నదని 2014 నుంచి బిజెపి కేంద్రంలో ఉండి అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నదని విమర్శించారు. మణిపూర్ లో జరుగుతున్న అల్లర్లను అదుపుచేయలేక పోయారన్నారు మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్న, అనేక అరాచకాలు జరిగినప్పటికీ పరామర్శించడానికి ప్రధాని మోడీకి తీరిక లేదన్నారు. మోదీ విధానాల వల్ల రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం వాటిల్లుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి తరుణంలో ప్రజలకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టు పార్టీ అండ అవసరమని, కమ్యూనిస్టు పార్టీ పటిష్టతకు కృషి చేసిన లలితా దేవి లాంటి వ్యక్తులను మనం గుర్తు చేసుకుంటూ ఉండాలని ఆమె అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ శ్రీహరి రావు సతీమణిగా లలితా దేవి మహిళా సంఘం నాయకురాలుగా పనిచేశారని ఆయన గుర్తు చేశారు. కుటుంబాన్ని కూడా కమ్యూనిస్టు భావాలతో ముందుకు నడిపించిన తీరు అభినందించాల్సిందేనని ఆయన అన్నారు. రాష్ట్ర మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పెనుమెత్స దుర్గ భవాని మాట్లాడుతూ స్త్రీలకు ఏ విధమైన హక్కులు లేని సమయంలో కమ్యూనిస్టు పార్టీ కోసం, పేద మహిళ ల కోసం లలితా దేవి చేసిన సేవ మరువలేనిదని, ఆమె కుటుంబం ఇంకా పార్టీ సిద్ధాంతాలతో ముందు కొనసాగుతుంది అంటే లలితా దేవి ఇచ్చిన స్ఫూర్తి నని ఆమె అన్నారు. లలిత దేవి జీవితంలో చేసిన త్యాగాలను మనం గుర్తు చేసుకుంటూ ఆమె ఆశయాలకు అనుగుణంగా మనందరం నడవాలని ఆమె పిలుపునిచ్చారు. లలితా దేవి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు వెలగపూడి ఆజాద్, కమ్యూనిస్టు పార్టీ కంట్రోల్ కమిషన్ సభ్యులు మోదుమూడి రామారావు, రాష్ట్ర చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు కట్టా హేమ సుందర్రావు, చేనేత సంఘం నాయకులు కోదాటి నారాయణ, సిపిఐ నియోజవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, పెడన నియోజవర్గ కార్యదర్శి తుమ్మ చిన్న కొండయ్య, కే గగన్, యర్రం శెట్టి ఈశ్వరరావు, ఒడుగు చైతన్య కుమార్, ఒడుగు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



## రుస్తుంబాద్ హైస్కూల్ కు ఐడిబిఐ బ్యాంక్ సహకారం



**మచిలిపట్నం ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ఐడిబిఐ బ్యాంక్ రుస్తుంబాధ హైస్కూల్ కు గురువారం సీసీ కెమెరాలు, సీలింగ్ ఫ్యాన్లు, కుర్చీలు, టేబుల్స్ వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐడిబిఐ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఆర్ సాయి కృష్ణ కేడిసిసి బ్యాంక్ సీఈవో శ్యామ్ మనోహర్, శ్రీకృష్ణ సినిమా థియేటర్ యజమాని బాల రత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐడిబిఐ బ్యాంక్ రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో ఐడిబిఐ బ్యాంక్ సహకారం అందిస్తుందన్నారు. నగరంలోని రుస్తుం బాధ హై స్కూల్ కు రెండు లక్షల విలువచేసే సామాగ్రిని అందించమని అన్నారు. ఇదేవిధంగా ఐడిబిఐ బ్యాంక్ తమ దృష్టికి వచ్చిన వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా రుస్తుంబాద్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది వితరణ ఇచ్చిన వస్తువులకు ఐడిబిఐ బ్యాంక్ యాజమాన్యాలకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన హోంగార్డుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించిన లేక పదవీ విరమణ చేసిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డులకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే. ఈ సందర్భంగా హోంగార్డ్ (హెచ్.జి. నెం 7) కె నాగేశ్వరావు విజయవాడ నగర హోంగార్డు యూనిట్ నందు విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మరణించారు. మరణించిన హోంగార్డు నాగేశ్వరావు కుటుంబానికి ఆర్థిక సహాయంగా గురువారం రూ. 5 లక్షల నగదు చెక్కును పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు చేతులమీదుగా నాగేశ్వరావు భార్య కి అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి. సి. పి. శ్రీమతి కె. జి. వి. సరిత , హోంగార్డు ఆర్.ఐ. కె.సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు తీపి కబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం

**ఆంధ్రప్రదేశ్‌కు చెందిన క్రీడాకారులకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వారికి ప్రోత్సాహక నిధులను విడుదల చేసింది.**

**అమరావతి ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డితోపాటు శాప్ చైర్మన్ రవినాయుడు విజ్ఞప్తితో క్రీడా ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంపై శాప్ చైర్మన్ రవి నాయుడు గురువారం అమరావతిలో విలేకర్లతో మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రూ.11,68,62,288 క్రీడా ప్రోత్సాహకాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ ప్రోత్సాహకాలు అందక దాదాపు 224 మంది రాష్ట్రంలోని క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. 189 మంది క్రీడాకారులకు రూ.7,96,62,289 నగదును కూటమి ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసిందన్నారు. క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంతో సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేష్‌కు శాప్ చైర్మన్ రవి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు.. ప్రోత్సహకాలు విడుదల చేయడంపై క్రీడాకారులతోపాటు క్రీడా సంఘాలు సైతం హర్షం వ్యక్తం చేశాయి. రాష్ట్రంలోని క్రీడాకారుల సమస్యలను ఇటీవల సీఎం చంద్రబాబు దృష్టికి రవి నాయుడు తీసుకు వెళ్లిన విషయం విధితమే. గత వైసీపీ ప్రభుత్వంలో క్రీడాకారులకు ఎటువంటి ప్రోత్సహకాలు అందజేయలేదు. దీంతో వందలాది మంది క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆడుదాం ఆంధ్ర పేరుతో అట్టహాసంగా క్రీడలను ఏర్పాటు చేశారు. క్రీడాకారుల కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అందుకోసం భారీగా నిధులు సైతం కేటాయించారు. కానీ ఇది సైతం అంతగా సక్సెస్ కాలేదు. అంతేకాదు.. ఇందులో భారీ కుంభకోణం చోటు చేసుకుందంటూ ఆరోపణలు సైతం వెల్లువెత్తిన సంగతి తెలిసిందే.

## ప్రజావేదికలో ప్రజలతో ఎమ్మెల్యే ముఖాముఖి



**కళ్యాణదుర్గం: ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కళ్యాణదుర్గం ప్రజా వేదికలో గురువారం ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్ని ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

# హరిహర వీరమల్లు... నిర్మాత కాన్ఫిడెన్స్ ఏ రేంజ్ లో ఉందంటే..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న హరి హర వీరమల్లు సినిమాపై అంచనాలు రోజురోజుకు మరింత పెరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఆయన గతంలో పవన్ కళ్యాణ్‌తో చేసిన ఖుషి, బంగారం సినిమాలు ఘన విజయాలను సాధించాయి. ఇప్పుడు మూడోసారి వీరి కలయికలో రాబోతున్న హరి హర వీరమల్లు పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న మరో భారీ బడ్జెట్ చిత్రం. ఈ సినిమా ద్వారా పవన్ కళ్యాణ్ చారిత్రక యోధుడిగా కనిపించనుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఎ.ఎం. రత్నం తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్నారు. నిర్మాతగా మాత్రమే కాకుండా, రచయితగా, గీత రచయితగా, డిస్ట్రిబ్యూటర్‌గా కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. కర్తవ్యం అనే సినిమాతో తన నిర్మాత ప్రయాణాన్ని ప్రారంభించారు. తర్వాత ఇండియన్, ఖుషి, బాయ్స్, గిల్లి, 7/+ బృందావన కాలనీ లాంటి సూపర్ హిట్ చిత్రాలను నిర్మించారు. ఇండియన్ సినిమా ద్వారా దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఎ.ఎం. రత్నం, శంకర్, ఏఆర్ రెహమాన్ వంటి దిగ్గజాలతో కలిసి మెగా బడ్జెట్ చిత్రాలు తెరకెక్కించారు. ఇటీవల, హరి హర వీరమల్లు సినిమాకు సంబంధించి కొత్త అప్‌డేట్ వచ్చింది. పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఈ భారీ చిత్రానికి సంబంధించిన తాజా ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. ఇందులో పవన్ కళ్యాణ్ పురాతన యోధుని లుక్‌లో కనిపిస్తూ, తన పవర్, గంభీరతను ప్రదర్శించుతున్నట్లు స్పష్టమవుతోంది. అభిమానులు ఈ లుక్‌ను తెగ మెచ్చుకుంటున్నారు. ఇక నిర్మాత ఎ.ఎం. రత్నం తన పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో ప్రభావం చూపించి, భారీ విజయాన్ని సాధిస్తుందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ సినిమా సాంకేతికంగా అత్యున్నత ప్రమాణాలతో రూపొందుతోంది. భారీ సెట్టింగ్స్ నిర్మించి, విభిన్న యుద్ధ ఘట్టాలను చక్కగా రూపొందిస్తున్నారు. వీటికి తోడు, సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి అందిస్తున్న సంగీతం ప్రత్యేక ఆకర్షణగా మారబోతోంది. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు, సాధారణ ప్రేక్షకులను కూడా ఈ సినిమా విశేషంగా ఆకట్టుకుంటుందనే నమ్మకం చిత్రబృందానికి ఉంది. పవన్ కళ్యాణ్ రాజకీయంలో ఎంత బిజీగా ఉన్నా, సినిమాలకు తనదైన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ఇక, ఆయన నటిస్తున్న తొలి పాన్ ఇండియా చిత్రంగా హరి హర వీరమల్లు ఉండటంతో, సినిమా విడుదలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అభిమానులు ఈ చిత్రాన్ని గ్రాండ్ లెవెల్‌లో విడుదల చేయాలని కోరుకుంటున్నారు.ఈ ఏడాది ప్రేక్షకులకు పవన్ కళ్యాణ్ అందించే బిగ్గెస్ట్ విజువల్ ట్రీట్‌గా హరి హర వీరమల్లు నిలవనుంది. భారీ బడ్జెట్‌తో, అద్భుతమైన ప్రొడక్షన్ విలువలతో, పవన్ యాక్టింగ్‌లో మరో మెమొరబుల్ పెర్ఫార్మెన్స్‌తో ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించనుందని నిర్మాత చెబుతున్నారు. మరి హరి హర వీరమల్లు ఏ స్థాయిలో ప్రభావం చూపుతుందో చూడాలి.

# బేబమ్మ అప్పుడే అలా అవసరమా?



ఉప్పెన సినిమాతో ఒక్కసారిగా టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాలు చేసిన ఈ అమ్మడు అంతే స్పీడ్‌గా కనిపించకుండా పోయింది. టాలీవుడ్‌లో ఈమెకు ఒక్క ఆఫర్ లేదు. కోలీవుడ్‌లో మాత్రం రెండు మూడు సినిమాలు చేస్తోంది. మలయాళంలో ఈ అమ్మడు సినిమాలు చేసింది. ఒకటి రెండు అక్కడ చర్చల దశలో ఉన్నాయి. ప్రస్తుతానికి తెలుగులో ఆఫర్లు రాకున్నా తమిళ్, మలయాళంలో ఆఫర్లు ఉన్నాయి. అయినా ఈ అమ్మడు తీసుకున్న నిర్ణయం షాకింగ్‌గా ఉంది. బాలీవుడ్‌లో ఈ అమ్మడు అడుగు పెట్టేందుకు రెడీ అయ్యింది. అది కూడా ఐటెం సాంగ్ తో కావడం ఆశ్చర్యకరమైన విషయం. కృతి శెట్టి ప్రస్తుతం చేస్తున్న తమిళ్ సినిమాలు వివిధ దశల్లో ఉన్నాయి. మరో రెండు సినిమాలు చర్చల దశలో ఉండగానే బాలీవుడ్ నుంచి వచ్చిన ఐటెం సాంగ్ ఆఫర్‌కి ఓకే చెప్పింది. త్వరలోనే ఆ హిందీ సినిమా ఐటెం సాంగ్‌లో నటించబోతుంది. కృతి శెట్టి వంటి క్యూట్ ఇమేజ్ ఉన్న ముద్దుగుమ్మలు ఐటెం సాంగ్స్ చేయడం ద్వారా వచ్చే పాపులారిటీ, క్రేజ్ కంటే డ్యామేజీ ఎక్కువ అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తూ ఉంటారు. ఐటెం సాంగ్స్ చేయాలంటే మాస్ బాడీలాంగ్వేజ్ ఉండాల్సిన అవసరం ఉంది. అందుకే కృతి శెట్టి ఐటెం సాంగ్ చేస్తే ఎంత వరకు వర్కౌట్ అవుతుంది అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తెలుగులో కృతి శెట్టిని ఐటెం సాంగ్‌లో చూడాలని ఎవరూ అనుకోరు. ఎందుకంటే ఆమెకు ఉప్పెన సినిమాతో తెలుగులో బేబమ్మ అనే క్యూట్ అమ్మాయి ఇమేజ్ దక్కింది. కనుక ఐటెం సాంగ్ చేయడం వల్ల ఆమెకు నెగిటివిటీ ఎక్కువ వస్తుంది. కానీ బాలీవుడ్‌లో కృతి శెట్టి పెద్దగా ఎవరికీ తెలియదు. కనుక అక్కడ సినిమాలో ఐటెం సాంగ్ చేస్తే ఏమైనా ఫలితం ఉంటుందేమో అని ఆమె భావిస్తుంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు రెగ్యులర్‌గా షేర్ చేసే ఫోటోలు సైతం క్యూట్ అండ్ క్లీన్‌గా అనిపిస్తూ ఉంటాయి. ఎక్కడా ఐటెం సాంగ్ హీరోయిన్ తాలూకు అతి కనిపించదు అనేది కొందరి అభిప్రాయం. బాలీవుడ్‌లో ఈ అమ్మడు చేయబోతున్న ఐటెం సాంగ్ విషయమై క్లారిటీ రావాల్సి ఉంది. ఒక్క టర్నింగ్ పాయింట్ కోసం కృతి శెట్టి చాలా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ముందు ముందు ఈ అమ్మడి నుంచి వచ్చే సినిమాలు, ప్రత్యేక పాటలతో మరింత పాపులారిటీ సొంతం చేసుకుని తెలుగులో రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయా అనేది చూడాలి. తెలుగులో బేబమ్మ పాత్రలో నటించి మెప్పించడం ద్వారా అదే జోనర్‌లో ఆమెను ప్రేక్షకులు చూడాలని కోరుకుంటున్నారు. అందుకే కృతి శెట్టి ఐటెం సాంగ్ చేయబోతుందనే వార్త తెలిసిన వెంటనే ఎక్కువ శాతం మంది అలా అవసరమా అంటూ ఆమెను ప్రశ్నిస్తున్నారు.

# పీడిత ప్రజల పక్షపాతి యాదగిరి



**తొర్రూర్ ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ)** ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి పీడిత ప్రజల కోసం జీవితాంతం పోరాటం చేసిన కర్నాటి యాదగిరి పీడిత ప్రజల పక్షపాతని, ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవిఅన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపందా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు, నిజాంబాద్ జిల్లా కార్యదర్శి కర్నాటి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించారు ఆయన స్మరించుకుంటూ ఆయన సంతాప సభలు రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 4 నుండి 10 వరకు గ్రామ గ్రామ గ్రామాన జరపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట కమిటీ పిలుపునిచ్చింది. పిలుపులో భాగంగా తొర్రూరు మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలు తల్లి నివాళులర్పించడం జరిగింది. గురువారం ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా సంస్థ నారాయణపురం మండలంలో జన్మించిన యాదగిరి ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి విప్లవొద్యమ నిర్మాణం కోసం నిజామాబాద్ జిల్లా సుదీర్ఘకాలం పనిచేశారని అన్నారు. బీడీ వర్కర్స్ యూనియన్ నిర్మాణం కోసం, సిరిసిల్ల ప్రాంతంలో గ్రామాలలో దళితులపై జరుగుతున్న కుల వివక్షత వ్యతిరేకంగా నిర్మాణాత్మక పోరాటాలు కొనసాగించాడని కొనియాడారు. ప్రజాపంద అగ్ర నాయకుడు కామ్రేడ్ డీవీకే తో కలిసి ఉత్తర తెలంగాణ విప్లవద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడని అన్నారు. ఆర్మూరు ప్రాంత రైతాంగ పోరాటంలో ముందుండి నాయకత్వం వహించాడని అన్నారు. ఈ క్రమంలో అక్రమ కేసులు తీవ్ర నిర్బంధం జైలు జీవితం రహస్య జీవితం అనుభవించాడని అన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చటానికి లేబర్ కోట్లు తీసుకొచ్చిందని, రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని ఇచ్చిన హామీని విస్మరించిందని నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూస్తూ అధిక ధరలను తగ్గిస్తామని ఇచ్చిన హామీలను విస్మరిస్తే ఐక్యంగా పోరా పోరాటం చేయాల్సిన నేటి తరుణంలో యాదగిరి లాంటి అపార అనుభవం ఉన్న నాయకుడు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గంటకో మాట పూటకోతిరు వివరిస్తూ ఇచ్చిన 421 హామీలను అమలు చేయలేక అబద్దాలతో కాలం వెలదీస్తుందని ఆరోపించారు. యాదగిరి ఆశయాలను ముందుకు తీసుకుపోవటానికి పీడిత ప్రజలు ఐక్యం కావాలని రవి కోరారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ పీడిత ప్రజలను ఐక్యం చేసి వర్గ పోరాటాలను తీవ్రతరం చేయటమే అమరులకు మనం ఇచ్చిన నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఫిబ్రవరి 17న నిజామాబాద్ లో జరుగు రాష్ట్ర సంతాప సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి సిగ్గేమ్ యాకయ్య, నెల్లికుదురు సంయుక్త మండలాల కార్యదర్శి జక్కుల యాకయ్య తోపాటు తోట రవీందర్, అర్వపల్లి వెంకన్న, పాడియా బీకు, మాచర్ల మురళి, గుండాల సోమ నరసయ్య, శ్రీరాములు,సోమయ్య వెంకటయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శన వాయిదా

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్

**వేములవాడ, ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ)** ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శన తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ముఖ్య నాయకుల సమావేశంలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకువాయిదా వేసినట్లు తెలిపారు.త్వరలోనే తేదీ ప్రకటిస్తామని పేర్కొన్నారు.వర్గీకరణ కేటాయింపుల్లో మాదిగలకు అన్యాయంవర్గీకరణ విధానం శాస్త్రీయ బద్దంగా లేదని,జనాభా దామాషా ప్రకారంగా లేదా వెనకబాటు ఆధారంగా ఏ విధంగా చూసినా మాదిగలకు దక్కల్సిన వాటా దక్కలేదన్నారు.మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ రావాలని, అభివృద్ధి చెందిన అడ్వాన్స్ కులాలను వెనుకబాటు గ్రూపులో చేర్చారన్నారు. ఎస్సీ జనాభాలో నాలుగో స్థానంలో ఉన్న బుడగ జంగాలను బి గ్రూపు నుండి తీసి ఏ గ్రూపులో చేర్చడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. కానీ జనాభాలో మూడో స్థానం గల నేతకాని కులాన్ని సపరేటు గ్రూపులో లేదా మొదటి ఏ గ్రూపులో చేర్చకుండా సీ గ్రూపులోనే ఉంచడం కుట్రలో భాగమే మాలలు దోచుకోవడానికె దోహదపడుతుందన్నారు. నేతకాని కులానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎనుగందుల బిక్షపతి, ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్, గుండేటి రాజు, శవణపల్లి, రాకేష్, తర్రె శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# 4 ఇంక్లైన్ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## - బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య



**పెద్దపల్లి ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ)** గోదావరిఖని 4 ఇంక్లైన్ స్మశాన వాటికను సుందరంగా తీర్చిదిద్దాలనీ, మౌలిక సదుపాయాలు కల్పించాలని బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శితో కలిసి ఆర్జీ-1 జనరల్ మేనేజర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. గోదావరిఖని ప్రాంత ప్రజలకు చేరువలో ఉన్న 4ఇంక్లన్ గడ్డ హిందూ శ్మశాన వాటికలో మౌలిక వసతులు లేక సింగరేణి కార్మిక కుటుంబాలు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శ్మశాన వాటి స్థలంలో దహన సంస్కారాలకు సుందరమైన ప్రదేశాలుగా ఏర్పాట్లు కల్పించాలని, విచ్చలవిడిగా పెరిగిన ప్రకృతికి విరుద్ధమైన మొక్కలను తొలగించాలని, స్నానాల వసతులు కల్పించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరగా జనరల్ మేనేజర్ స్పందించి యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రత్యేక దృష్టితో చేపడుతామని సంబంధిత సివిల్ విభాగం, ఎస్ఈ ఏరియా వర్క్ షాప్ డీవై జీఎం ద్వారా వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సాయవేణి సతీష్, ఏరియా కార్యదర్శి, పల్లే శ్రీనివాస్ పిట్ కార్యదర్శి, పెంచాల వెంకటస్వామి పిట్ కార్యదర్శి, పోతరాజు భాస్కర్ పిట్ కార్యదర్శి, పుప్పాల నాగేంద్రప్రసాద్ పిట్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్. శ్రీనివాస్

## సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలోమున్సిపల్ కార్మికులు ఉచిత మెగా వైద్య శిబిరం




**కోరుట్ల ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ):** ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్. శ్రీనివాస్ సూచించారు.గురువారం కోరుట్ల ఏరియా ఆసుపత్రిలోని సంపూర్ణ సురక్ష కేంద్రం (టి.సాక్స్) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీత రాణీ, ఆర్ఎంవో వినోద్ కుమార్,డాక్టర్ శృతి లయ, డాక్టర్ శివాణీ లు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుమారు 150 మందిమున్సిపల్ కార్మికుల తోపాటు సిబ్బందికి హెచ్ఐవి, హెపటైటిస్ “బి”మరియు “సీ”, సిప్లీస్, లిపిడ్ ప్రొఫైల్, బ్లడ్ షుగర్, లివర్ ఫంక్షన్ టెస్ట్, హెచ్ బి ఏ వన్ సీ, రీనల్ ఫంక్షన్ టెస్ట్, తదితర రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్. శ్రీనివాస్, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీత రాణీ, మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో చాలామంది బిజీగా అయిపోయి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదన్నారు ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ షుగర్, హార్ట్ ఎటాక్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చనని హితవు పలికారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు .ఆరోగ్య నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. 30 ఏళ్ల పై బడిన ప్రతి ఒక్కరూ షుగర్, బీపీ, లిపీడ్ ప్రొఫైల్స్ పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలన్నారు. టీ -హబ్ ద్వారా అన్ని పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ మల్లికార్జున్, ఎస్ ఎస్ కె మేనేజర్ సంతోష్, ఫార్మసిస్ట్, ప్రవాళిక,ల్యాబ్ టెక్నీషియన్ సాజీద్ అలి,శ్రీధర్, నజీబ్,చేతన ఆర్గనైజేషన్ పిడి. శివకుమార్, వైఆర్జీకే స్వచ్ఛంద సంస్థ సభ్యులు అనూష,రమ్య,నాగరాజు,శంకర్,రాజేష్, టీబీ యూనిట్ సిబ్బంది రియాజ్,ఇమ్రాన్, ఏఎన్,ఏంలు, ఆశలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వర్గీకరణను అడ్డుకుంటాం

# మాల మాల ఉప కులాల సంఘాల నిరసన దీక్ష

**బెల్లంపల్లి ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ)**మంచిర్యాల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున మాలలు నిరసన దీక్ష చేపట్టారు, గురువారం తెలంగాణ అసెంబ్లీ లో జరిగిన అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ కోసం చర్చిండం,అన్నదమ్ముల్లా కలిసి ఉన్నటువంటి మాల మాదిగలను వేరుచూస్తున్న వర్గీకరణ వ్యతిరేకిస్తూన్నట్లు వారన్నారు, వర్గీకరణ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు జ్ఞానం రావాలని అన్నారు ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాత ఇప్పటివరకు 33 రాష్ట్రాలలో,ఏ రాష్ట్రంలో కూడా వర్గీకరణ అమలు చేయలేదని గుర్తుచేసారు తెలంగాణ రాష్ట్రంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న తొందరపాటు నిర్ణయంఎస్సీ వర్గీకరణపై పునరాలోచించాలని, లేనిపక్షంలో రాబోయే స్థానిక ఎలక్షన్లలో మాలలు అందరు ఏకమై కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తా మనిఅన్నారు.ఇటీవల జరిగినకులగణనలెక్కలుఅన్నితప్పులతడకె అన్నారుఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగజెల్లీ లక్ష్మణ్, కుంభాల రాజేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి భుపెల్లి మల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి మాలెం చిన్నయ్య, రాష్ట్ర నాయకులు ఆసాది మధు, జిల్లా కార్యదర్శులు బడుగు తిరుపతి, బడికెల సమ్మయ్య,మద్దెల గోపి, పైడిమల్ల చంద్ర శేఖర్, బొట్ల సంజీవ్,జక్కుల సురేష్, మందమర్రి మండల అధ్యక్షులురామన్న, చెన్నూరు మండల అధ్యక్షులుతోకల రమేష్,కోటపల్లి మండల అధ్యక్షులుదండు శంకర్, లక్సెట్టిపెట్ మండల అధ్యక్షులుదుంపల భాస్కర్, నాయకులు తోగరు రాజు, బైరం లింగన్న,దాసరి సారన్న, బైన మోహన్, తదితరులుపాల్గొన్నారు

# సభ్యత్వ నమోదు తెలంగాణ ముందంజ

**జగిత్యాల, ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ)**మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో నిలిచిందని, అదే స్ఫూర్తితో జగిత్యాల జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలపాలని కరీంనగర్, జగిత్యాల జిల్లాల మహిళా కాంగ్రెస్ ఇంచార్జీ సుగుణ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ జగిత్యాల విభాగం సభ్యత్వ నమోదు సమావేశం నిర్వహించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్క లంబా, రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావుల ఆదేశాల మేరకు గురువారం సమావేశం నిర్వహించగా, కరీంనగర్, జగిత్యాల జిల్లా ఇంచార్జి సుగుణ హాజరయ్యారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ గత సెప్టెంబర్ 15 నుండి మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వరకు సభ్యత్వం నమోదు ప్రక్రియ ప్రారంభమై కొనసాగుతుందని తెలిపారు.మహిళ కాంగ్రెస్ లో జిల్లా విభాగంలో బాధ్యతలు నిర్వహిస్తున్న వారందరు సభ్యత్వం నమోదు చేయించాలని కోరారు.అనంతరం ఇంచార్జి సుగుణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చెయ్యడానికి సెప్టెంబర్ 15 న మొదలైన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి మహిళా నాయకురాలు విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.సభ్యత్వం నమోదు ప్రక్రియలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని,జగిత్యాల జిల్లాను సైతం రాష్ట్రంలో ముందు నిలిపేలా ప్రతి ఒక్కరు తమ వంతు తోడ్పాటును అందించాలన్నారు.ఇప్పటి వరకు సభ్యత్వం నమోదు చేయని మహిళా కాంగ్రెస్ సభ్యులు సభ్యత్వ నమోదు ప్రక్రియను మొదలు పెట్టాలని సూచించారు.రాబోయే ఎన్నికలలో అవకాశం వస్తే ప్రతి మహిళా పోరాడాలని, విజయం సాధించాలని సూచించారు.మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డికి సహకరిస్తు, సభ్యత్వ నమోదును పెంచాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సుగుణ కోరారు.

# విద్యార్థులకు నాణ్యమైన పాఠ్యాంశాలను రూపకల్పన చేయాలి

## తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి. బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉస్మానియా విశ్వ విద్యాలయం: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవటం తద్వారా విద్యార్థులకు నాణ్యమైన పాఠ్యాంశాలను రూపకల్పన చేయటం అధ్యాపకులకు అనివార్యమని తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి. బాలకిష్టారెడ్డి అన్నారు. సీఈసీ న్యూఢిల్లీ సహకారంతో ఎడ్యుకేషనల్ డిజిటల్ ఫ్రాంటియర్, మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సెస్ రూపకల్పనపై ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎడ్యుకేషనల్ మల్టీ మీడియా రీసెర్చ్ సెంటర్ (ఈఎంఆర్సీ) రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అధ్యాపకులు నిరంతరం తన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు. మ్యాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సెస్ (మూక్స్) ద్వారా చిట్టచివరి విద్యార్థి వరకు నాణ్యమైన విద్యను అందించవచ్చని అభిప్రాయడ్డారు. అంతర్జాతీయ మార్కెట్లో కొలువులకు కొదవలేదన్న ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి... నైపుణ్యాలు లేకపోవటం వల్లే ఉద్యోగావకాశాలు దూరమవుతున్నాయని అన్నారు. ఒక్క మెరైన్ రంగంలోనే 20 లక్షల ఉద్యోగావకాశాలున్నాయని గుర్తు చేశారు. సీఈసీ, ఈఎమ్మార్సీ అందించే కోర్సులు విద్యార్థుల నైపుణ్యాల మెరుగుదలకు ఉపయోగపడతాయని వివరించారు. దేశంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు డిజిటల్ విద్యావిధానం ఎంతగానో ఉపయోగపడుతుందని సీఈసీ డైరెక్టర్ ప్రొఫెసర్ జగత్ భూషణ్ నడ్డా అన్నారు. అధ్యాపకులు తమ సబ్జెక్టుల్లో మ్యాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సులు రూపొందించాలని సూచించారు. 2035 వరకు 28శాతంగా ఉన్న విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్ మెంట్ నిష్పత్తిని 2035 వరకు 50శాతానికి తీసుకురావాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని చేరుకోవాలంటే డిజిటల్ విద్యావిధానంతో మాత్రమే సాధ్యమని అన్నారు. ఓయూ ఈఎమ్మార్సీ ద్వారా డిజిటల్ పాఠాల రూపకల్పనకు అధ్యాపకులు ముందుకు రావాలని సూచించారు. మారుతున్న డిజిటల్ యుగంలో అధ్యాపకుల



పాత్ర అత్యంత కీలకమని ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుత తరుణంలో విద్యార్థులను తరగతి గదికి పరిమితం చేయటం అత్యంత కష్టసాధ్యమని... ఓపెన్ రిసోర్సెస్ నుంచి విద్యార్థులకు కావాల్సినంత జ్ఞానాన్ని పొందుతున్నారని గుర్తు చేశారు. అందుకే అధ్యాపకులు నైపుణ్యాలను పెంచుకోకపోతే విద్యార్థులు ప్రత్యామ్నాయమార్గాలను ఎంచుకుంటారని వివరించారు. మూక్స్ రూపకల్పనలో అవసరమైన నైపుణ్యాలను అధ్యాపకులు అందిపుచ్చుకోవాలని... సీఈసీ, ఈఎమ్మార్సీ ఏర్పాటు చేసిన జాతీయ కార్యశాల అందుకు అవసరమైన నైపుణ్యాలను బోధిస్తోందని ఓయూ యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ బి. లావణ్య అభినందించారు. అంతకు ముందు ఈఎమ్మార్సీ డైరెక్టర్ పి. రఘుపతి స్వాగతోపన్యాసం చేశారు. ఈ కార్యశాలకు తెలంగాణ సహా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 152 అధ్యాపకులు హాజరయ్యారు. మొదటి రోజు పర్సనలైజ్డ్ లెర్నింగ్ %-% పాత్ వేస్ ఇన్ మూక్స్ అంశంపై రాయలసీమ విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ వై నర్సింహులు, ఎన్ హాన్సింగ్ మూక్స్, ఆక్సెసబిలిటీ విత్ డిజిటల్ టూల్స్ అనే అంశంపై వి కెన్ డిజిటల్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ గణేష్ లోకండే, ఎథిక్స్ అండ్ డాటా ప్రైవసీ ఇన్ ది మూక్స్ ఎకో సిస్టమ్ అనే అంశంపై క్లౌడ్ సీల్ సీఈఓ శ్రీనివాస్ పల్లె అధ్యాపకులకు బోధించారు.

# వార్తాప్రభ కు స్పందన

## "సచివాలయం పై జగన్ బొమ్మ".. అనే "వార్తా ప్రభ" వార్త కు ఆగమేఘాల మీద స్పందించిన ప్రభుత్వ అధికారులు...







**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** "వార్త ప్రభ" దినపత్రిక లో బుధవారం వచ్చిన వార్త కు ఆగ మేఘాల మీద స్పందించిన అధికారులు జగన్ బొమ్మను తొలగించారు. "సచివాలయం పై జగన్ బొమ్మ" అనే వార్త ప్రజల్లోకి రావడంతో స్థానిక ఎమ్మెల్యే ఫోన్లు తో అధికారుల ను మంద లించారు, నా మంచితనం చూచుకొని 8 నెలలై నా మీబాధ్యత మర్చిపోయారు ఇప్పటి కయినా మీరు చేయవలసిన డ్యూటీ సక్రమంగా చేయండి, లేకపోతే ఇబ్బందులు పడేది ప్రభుత్వ అధికారులే అన్ని మందలించడం తో పెనుగంచిప్రోలు మండలం లో శివాపురం గ్రామం లో వున్న సచివాలయం పై జగన్ బొమ్మ ను తొలగించడం జరిగింది, కూటమి ప్రభుత్వం లో గెలిచిన ప్రతి ఎమ్మెల్యే లు ముందు గా వారి నియోజకవర్గం లో ప్రభుత్వ కార్యాలయాల్లో జగన్ బొమ్మలు ఇంకా ఉంచారా లేక తొలగించడం జరిగిందా లేదా అని పరిశీలించాలని కుటమి కి ఓట్లు వేసి గెలిపించిన వారు కోరుకుంటున్నారు.

# యల్.బిఆర్.సి.ఈ కి ఐ.ఈ.ఐ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు-2024







**మైలవరం,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మక ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా (ఐ.ఈ.ఐ) ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు - 2024 వరించింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు గురువారం తెలిపారు.కళాశాలలో ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా ఏరోస్పేస్ విద్యార్థి విభాగం, మరియు ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సెంటర్ ఆధ్వర్యంలో "సిములేషన్ ఆండ్ మోడలింగ్ ఫర్ అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్" అనే అంశం పై గెస్ట్ లెక్చర్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అద్వైత్ గుప్తా, ఫౌండర్ మరియు సి.ఈ.ఓ పాండువ్ అప్లికేషన్స్ ముఖ్య అతిథి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ లో వినూత్నంగా కృత్రిమ మేధ ని ఉపయోగించుకొని వివిదారకాలైన ఉత్పతులను తక్కువ ఖర్చుతో ఎలా తయారు చేయాలో వివరించారు. ఆటోమేషన్ లో కృత్రిమ మేధ యొక్క ఉపయోగాన్ని కూడా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సెంటర్ చైర్మన్ డాక్టర్ ఎమ్.ఎల్.ఎస్. దేవ కుమార్,మరియు గౌరవ కార్యదర్శి డాక్టర్ ఏ.వి.నరేష్ గారు పాల్గొని ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా విద్యార్థి సభ్యత్వం యొక్క ప్రాముఖ్యత ను వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. డా.కె.అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ లో ప్రావీణ్యత సాధించి సదరు అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఇదే కార్యక్రమములో ప్రతిష్టాత్మకమైన ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా(ఐ.ఈ.ఐ)ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు - 2024 ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు కి ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సెంటర్ చైర్మన్, కార్యదర్శి అందజేశారు. ఏరోస్పేస్ విభాగాధిపతి డాక్టర్ పి. లోవరాజు పాల్గొని మాట్లాడుతూ ఇంతచక్కటి కార్యక్రమము నిర్వహించే అవకాశాన్ని కలిపించినందుకు ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సెంటర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సివిల్, మెకానికల్, ఏరోస్పేస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 8న కుంభమేళాకు ప్రత్యేక రైలు

- ఫలించిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషి
- హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు



**కాకినాడ,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక కృషితో రైల్వే శాఖ కాకినాడ నుండి కుంభమేళాకు మరో ప్రత్యేక రైలును ఏర్పాటు చేసింది. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వం-కు ఉత్తరప్రదేశ్ లో ప్రయాగ్ రాజ్ వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహా కుంభమేళా కు హాజరయ్యేందుకు గతంలో రైల్వే శాఖ ఫిబ్రవరి 20న కాకినాడ నుండి ప్రయోగరాజ్ కు ఏసీ బోగిలతో ప్రత్యేక రైలు ఏర్పాటు చేసింది. అయితే భక్తుల నుండి వస్తున్న డిమాండ్ దృష్టి ఉంచుకుని సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే విధంగా ఏసీ తో పాటు స్లీపర్ క్లాస్ బోగీలతో అదనంగా మరో ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ జనవరి 20న కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖ రాశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే శాఖ ఫిబ్రవరి 8న మరో అదనపు రైలును ఏర్పాటు చేసింది. 07095 నెంబర్ తో కాకినాడలో ఫిబ్రవరి 8న మధ్యాహ్నం 2.30 గం. బయలుదేరే ప్రత్యేక రైలు రెండు రోజుల తర్వాత ప్రయాగ్ రాజ్ కు చేరుకోనుంది. ఈ సందర్భంగా భక్తుల డిమాండ్ దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రైలు ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు కాకినాడ జిల్లా ప్రజలు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు

# ఆర్థిక పురోగతితో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- ప్రతి మహిళా పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరాలి.
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.





**విజయవాడ,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** ఆదాయ సృష్టి ఆర్థిక స్వాలంబనతో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగటంతో పాటు పదిమందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గొల్లపూడిలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన స్వయం సహాయక బృందాల జిల్లా సమాఖ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పేదరికాన్ని రూపుమాపేందుకు, మహిళలను ఆర్థికసాధికారత దిశగా నడిపించి వారు స్వయం సమృద్ధిని సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక బృందాల మహిళలు కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు వీలుగా ఆర్థికంగా ఎదిగేందుకు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకొనేలా మహిళలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలు స్వయం ఉపాధి కల్పించేలా స్వయం సహాయక సంఘాల మండల జిల్లా సమాఖ్య సభ్యులకు చేతివృత్తులలో శిక్షణ అందించడంతో పాటు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, స్టాండప్ ఇండియా తదితరాలను ఉపయోగించుకొని ఆసక్తి ఉన్న యూనిట్‌ను ఏర్పాటుచేసి క్రమశిక్షణతో వ్యాపారం చేస్తూ ఆర్థికంగా ఎదగాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది 10 వేల యూనిట్ల ఏర్పాటు దిశగా అడుగులేస్తున్నామని.. వీటిలో దాదాపు 5 వేల యూనిట్లు సెర్ప్-డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా ఏర్పాటు జరిగేలా మహిళలను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. బ్యాంకు రుణాలు పొందే విధానం, వ్యాపారాలను విజయవంతంగా నిర్వహించుకోవడం శిక్షణ ఇవ్వడం ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదుగి మహిళా శక్తిని నిరూపించుకొవాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కల్పన, ఎన్‌ఐఆర్డీ ప్రతినిధి మురళి, మండల జిల్లా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# బి జె కె జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల నగదు వితరణ



**పెడన,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** ఇటీవల భట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన పదవ తరగతి 1989 - 90 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల నుంచి సమీకరించిన లక్ష ఆర-ువేల రూపాయల నగదును సప్తగిరి గ్రామీణ బ్యాంకులో డిపాజిట్ చేసిన ధ్రువీకరణ పత్రాన్ని హై స్కూలు ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్ కు గురువారం అందజేయడం జరిగింది. ఈ మొత్తాన్ని హైస్కూల్లో ప్రతి సంవత్సరం పదో తరగతి మెరిట్ విద్యార్థులకు ప్రధమ ద్వితీయ తృతీయ పురస్కారాలను వడ్డీ పై వచ్చే మొత్తంతో అందించే విధంగా ప్రోత్సాకర బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలను గుర్తుపెట్టుకుని 35 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు చేసిన సహాయానికి 89- 90 బ్యాచ్ పూర్వ విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్ వి బాబు పరసా రాంబాబు వేముల గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# నడుపూరు గ్రామంలో మినుము పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**పెడన,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** పెడన మండలం నడుపూరు గ్రామంలో గల మినుము పంట పొలాలను డాక్టర్.కె లహరి శాస్త్రవేత్త (తెగుళ్ల విభాగం) వ్యవసాయ పరిశోధనా స్థానం ఘంటసాల వారు సందర్శించడం జరిగింది. మినుము పంటలో వస్తున్న తెగుళ్ళు వాటి నివారణ చర్యలు గురించి రైతులకు చెప్పడం జరిగింది. వేసవిలో లోతైన దుక్కులు చేసి ట్రైకోడెర్మా విరిడితో విత్తన శుద్ధి చేసి పొలంలో మినుములు చల్లుకోవడం వలన కొంతవరకు తెగుళ్ల ఉధృతి తగ్గుతుందని ఈ పద్ధతి క్రమంగా 4 నుండి 5 సంవత్సరాలు పాటించడం వలన చాలావరకు తెగుళ్ల ఉధృతి తగ్గి మేలైన దిగుబడులు ఆశించవచ్చని శాస్త్రవేత్త రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్.కె.లహరి గ్రామ సర్పంచ్ చీర్ల అనూష వి ఏ ఏ మంజూష రైతులు పాల్గొనడం జరిగింది.

# సర్ సి.వి.రామన్ కు ది బెస్టు స్కూల్ అవార్డు



**అమలాపురం,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** ప్రతిష్టాత్మక ఒలింపియాడ్ పరీక్షల నిర్వహణ సంస్థ సుచిరిండియా ఫౌండేషన్ వారు సర్ సివి రామన్ పాఠశాలను ది బెస్టు స్కూల్-2024 అవార్డు (క్షేత్రాలయ పురస్కార్ కి) గ్రహీతగా ప్రకటించారు.లలిత కళా తోరణం ఆడిటోరియం హైదరాబాదులో జరిగే అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ది బెస్టు స్కూల్ అవార్డు పాఠశాల డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు సుచిరిండియా ఫౌండేషన్ నిర్వాహకుల నుంచి అందుకోనున్నారు. సుచిరిండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షల్లో సర్ సివి రామన్ పాఠశాల విద్యార్థులు ఎ. దానిష్ స్టేట్ 1ప్రథమ ర్యాంకు,జి .మణికంఠ స్టేట్ 4వ ర్యాంక్, జి.సంజన స్టేట్ 4వ ర్యాంక్ సాధించారు, సర్ సివి రామన్ పాఠశాలకు వరుసగా మూడోసారి ది బెస్టు స్కూల్ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని డైరెక్టర్ వేణుగోపాలరావు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను డైరెక్టర్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ ఎన్. శ్రీనివాసరావు అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాస్ రావు,వైస్ ప్రిన్సిపల్ కె. పెద్దిరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక సమావేశం

- పాల్గొన్న జగంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** జగ్గంపేటలో గల పరిణయ ఫంక్షన్ హాల్లో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గం జనసేన,భాజపా ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, బీజేపీ ఇంచార్జి దాట్ల కృష్ణ వర్మ హాజరయ్యారు. జగ్గంపేట నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు పెందుర్తి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి,ఉభయ గోదావరి జిల్లాల పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ హాజరయ్యారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నాయి..

- బీసీ ఐక్యవేదిక చైర్మన్ భేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** తెలంగాణలో బీసీలకు అన్యాయం చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, రిజర్వేషన్లు అందించే విషయంలో ప్రభుత్వాలు బీసీల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన తప్పుడు తడికగా ఉందని అన్నారు. కుల గణన వెనుకబడిన వర్గాలకు బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు తీరని అన్యాయమే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరాలోచన చేసుకొని దామాషా పద్ధతిన బీసీలకు అందరికీ న్యాయమైన రిజర్వేషన్లు అందేలా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగితే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని భేరి రామచంద్ర యాదవ్ ప్రభుత్వానికి సూచించారు.

# అందుబాటులో టెనిక్ ప్లేస్ ఇంజక్షన్



**కంకిపాడు,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు లోని సామాజిక ఆరోగ్య కేంద్రం( ప్రభుత్వాసుపత్రి)లో గుర-ువారం హృదయ రక్ష( స్టెమి) కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఇబ్రహీం, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ దుర్గాదేవి మాట్లాడుతూ గుండె నొప్పితో ఆసుపత్రికి వచ్చిన వారికి వెంటనే ఈసీజీ పరీక్షలు నిర్వహించి గుండె నొప్పి ఉందని నిర్ధారణ చేసుకున్నాక ఒక గంటలోపు వారికి రక్తం గడ్డ కట్టకుండా ఉండడానికి ఉపయోగించే టెనిక్ ప్లస్ అనే ఇంజక్షన్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ ఇంజక్షన్ ఖరీదు దాదాపు 45 వేల రూపాయలు దీనిని రాష్ట్ర ప్రభుత్వం వారు ఉచితంగా వినియోగించుకోవడానికి అందుబాటులో ఉంచారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు గుండె జబ్బు నుండి కాపాడే ఉద్దేశంతో ఈ ఇంజక్షన్ ని ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. సమస్య ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు.

# పెన్షన్ వెరిఫికేషన్ కి వెళ్తూస్తూ ప్రాణాలు కోల్పోయాడు

- మైలవరంలో ఎన్ హెచ్ 30 పై ఆటో ని ఢీ కొట్టిన కారు
- వ్యక్తి మృతి, మరో ముగ్గురికి స్వల్ప గాయాలు







**మైలవరం,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** పెన్షన్ వెరిఫికేషన్ కి వెళ్ళొస్తూ రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో ముగ్గురికి స్వల్ప గాయాలు అయిన ఘటన ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండలం,మైలవరం గ్రామ శివారు దర్గా సమీపంలో ఇబ్రహీంపట్నం-చత్తీస్ ఘడ్ 30 వ జాతీయ రహదారిపై గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫిబ్రవరి 6వ తేదీ మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఏ.కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామానికి చెందిన పెన్షనర్స్ (ఫించన్ దారులు) పెన్షన్ వెరిఫికేషన్ నిమిత్తం ఆటో లో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తిరిగి స్వగ్రామం పోలిశెట్టిపాడు గ్రామం వెళ్తున్నారు. మైలవరం గ్రామం శివారు దర్గా సమీపం లో నందనవనం టౌన్ షిప్ వద్ద 30వ జాతీయ రహదారిపై గుర్తు తెలియని కారు ఆటో ను ఢీ కొట్టి వెళ్లిపోయింది. ఆటో లో ఐదుగురు ప్రయాణిస్తుండగా వారిలో ఆళ్ల వెంకటేశ్వరరావు (49)రక్త గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు.ఆటో లో ప్రయాణిస్తున్న ముళ్లపాటి అన్వేష్(10),ముళ్లపాటి దుర్గారావు, అతని భార్య లలిత కుమారి కి స్వల్ప గాయాలు అయ్యాయి.ఆటోలో వున్న మరో మహిళలకు ఎటువంటి గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు.మృతుడు ఆళ్ల వెంకటేశ్వర రావు బంధువులు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్.ఐ కె.సుధాకర్ తెలియజేశారు.

# తిరుపతమ్మ అమ్మ వారిని దర్శించుకున్న ట్రైనీ కలెక్టర్



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలులో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారిని గురువారం దర్శించుకున్న ట్రైనీ కలెక్టర్ శుభం నోఖ్వాల్,ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనానంతరం, అమ్మవారి ఆశీర్వచనాలు, శేషవస్త్రము, చిత్ర పటము, తీర్థ ప్రసాదాలు వేదపండితులు, పూజారులు అందచేసారు.తిరుపతమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణోత్సవం సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి,భక్తులు కోసం క్యూ లైన్లు , ప్రసాదాలు పంపిణీ ,కళ్యాణం వేదిక ఏర్పాట్లు ఇతర కార్యక్రమాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్న ట్రైనీ కలెక్టర్,ఆయన అడిగిన పలు అంశాలపై సందేహాలు నివృత్తి చేసిన అధికారులు,ఆలయ కార్యనిర్వాహక అధికారిమరియు డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు సత్య నాగ కిషోర్కుమార్ ,నందిగామ డివిజన్ ఆర్డీవో బాలకృష్ణ, ఏసిపి తిలక్, మండల తహసీల్దార్ శాంతిలక్ష్మి, ఎంపిడిఓ శ్రీను, ఆలయ ఈఈ రమ,ఆలయ ఏ ఈ ఓ ఉమా పతి,ఆలయ ఏ ఇ రాజు, సూపర్ డెంట్ శ్రీనివాస్,సబ్ డివిజన్ పరిధిలోని తహసిల్దార్ లు, ఆలయ అధికారులు పాల్గొన్నారు..

# కూటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం.. కూటమి ఐక్యతను చాటుదాం.. కూనసాని నాగబాబు...



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణాజిల్లా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్ డి ఏ బలపరిచిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం అని ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన కార్యదర్శి మరియు జాతీయ కాపు సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షుడు కూనసాని నాగబాబు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడం వలన కూటమి యొక్క ఐక్యతను బలంగా చాటవచ్చని, కూటమి నాయకులందరూ ఒక్క త్రాటిపై వచ్చి ఆలపాటి విజయానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# మన ముఖ్య మంత్రి ఆరోగ్యమంతుడు మహోను భావుడు..



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** మన రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మహానుభావుడు,ఏం తింటాడో ,ఏం వ్యాయామం చేస్తాడో కానీ ...... కిలో మీటర్ల కొద్దీ నడుస్తాడు ,గంటలకొద్దీ ప్రయాణం చేస్తాడు ,అనేక గంటలపాటు అనర్గళంగా ప్రసంగిస్తాడు, కాళ్ళు ముడుచుకుని గంటలకొద్దీ నేలమీద కూర్చుంటాడు . నిజంగా మహానుభావుడే .....ఎన్ని తిట్టినా కక్ష్య పెంచుకోడు ,పరుషంగా మాట్లాడడు ,ఎవరినీ ద్వేషించడు . తిండి ,బట్ట ,డబ్బు మీద వ్యామోహం లేదు . తెలుగు ప్రజల అభివృద్ధి కోసం ఎంతో కష్టపడి నప్పటికీ, గతం లో ఓడించిన ప్రజలమీద కోపంలేదు .స్వంత కుటుంబాన్ని పట్టించుకోకుండా , ప్రజల అభ్యున్నతి కోసం తపిస్తాడు,మరి అందుకే ఆనందంగా , ఆరోగ్యంగా ఉంటాడు, అవినీతిపరులకు , కులపిచ్చి , మత పిచ్చి , అసూయా ద్వేషాలతో రగిలి పోయేవారికి ఆయన గొప్పతనం తెలియదు ...

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188